


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి: 04 సంచిక: 182 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 11 ఆదివారం ఆగస్టు 2024 పేజీలు: 12 వెల: రూ. 6/-

# బీజేపీ నేతలకు... ఏమైంది



నిజానికి తెలంగాణలో గతంలో కంటే బీజేపీ మంచి పొజిషన్‌లో ఉంది. దానిని మరింత మెరుగుపరుచుకునే చాన్స్ తీసుకోవడం లేదు. ఎందుకంటే త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయి. ఈ టైమ్‌లో లీడర్సంతా కలిసికట్టగా ఎన్నికలకు రెడీ కావాలి. కానీ ఆ పరిస్థితులు లేవు. హైకమాండ్ కూడా ఇవన్నింటిని పరిశీలిస్తూనే ఉంది. అందుకే ఇలాగైతే కష్టమన్న భావనకు వచ్చినట్టుంది. అందుకే నేరుగా బీఎల్ సంతోష్‌తో పాటు మరికొంత మంది అగ్ర నేతలు ల్యాండ్ ఆయ్యారు.పార్టీ కార్యక్రమాల్లో ఏం జరుగుతుంది? అంతర్గత వ్యవహారాల్లో ఏం జరుగుతుంది? ఇలా అన్ని అంశాలపై కేంద్ర కార్యాలయానికి రిపోర్ట్స్ అందాలి. కానీ అలా జరగడం లేదనేది కమలనాథుల సర్కిల్స్‌లోనే టాక్ వినిపిస్తోంది.

## కాషాయ దళంలో ఏం జరుగుతోంది

## వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకోలేకపోతున్న బీజేపీ

## పార్టీ విస్తరణపై జరిగిన సమావేశానికి ఎమ్మెల్యేలు డుమ్మా

## పార్టీ పెద్దలు, ఎమ్మెల్యేల మధ్య గ్యాప్ పెరిగిందా....

## చాలా రోజులుగా ప్రజాప్రతినిధుల్లో అలక

ఎడిటర్ అనిల్‌కుమార్ ఆగస్టు 10 8 ఎంపీ సీట్లు.. 8 మంది ఎమ్మెల్యేలు. ఇది తెలంగాణలో బీజేపీ ట్రాక్ రికార్డ్.. రోజురోజుకు పడిపోతున్న బీఆర్ఎస్ గ్రాఫ్ బీజేపీకి ఓ అవకాశం.. మరి ఆ అవకాశాన్ని బీజేపీ ఏ మేర అందిపుచ్చుకుంటుంది? ఈ క్వశ్చన్‌కు ఆన్సర్ జీరో అని చెప్పాలి. ఎందుకంటే ప్రస్తుతం బీజేపీలోనే కల్లోల పరిస్థితులు ఉన్నాయి. ఎంతలా అంటే ఉన్న ఎనిమిది ఎమ్మెల్యేలు కూడా పార్టీ మీటింగ్‌కు హాజరుకాలేనంత.. ఇంతకీ బీజేపీలో ఏం జరుగుతుంది?భవిష్యత్ ఎన్నికలు, పార్టీ విస్తరణ.. ఈ అజెండాతో బీజేపీ ఓ మీటింగ్‌కు పిలుపునిచ్చింది. ఈ మీటింగ్‌లో పార్టీ ఫ్యూచర్ పరిస్థితేంటో కానీ.. ప్రెసెంట్ అయితే ఏం బాగా లేదని తెలుస్తోంది. ఈ మీటింగ్‌కి టీచర్స్ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డితో పాటు ఏకంగా ఏడుగురు ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టారు. అటెండ్ అయ్యింది ఒకే ఒక్కరు. ఆయనే నిజామాబాద్

మిగతా 2లో

బీఆర్ఎస్ అంటే

# బంగ్లాదేశ్ రాష్ట్ర సమితి..

## అది ఒక కాలం చెల్లిన పార్టీ

## బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవాస్తవం

## కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

హైదరాబాద్ ఆగస్టు 10: బీఆర్ఎస్ అంటే బంగ్లాదేశ్ రాష్ట్ర సమితి అంటూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అభివర్ణించారు. బీఆర్ఎస్ ఒక కాలం చెల్లిన పార్టీ (ఔట్ డేటెడ్ ) అని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

2



ఫైలేరియా, నులిపురుగుల నిర్మూలనకు

# కట్టుబడి ఉన్నాం

## వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

జాతీయ ఫైలేరియా, నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కేంద్ర ఆయుష్, వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ అధ్యక్షతన నిర్వహించిన వర్చువల్ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు.

2



రూ.7500 భరోసా ఇస్తామన్నారు...

# ఇప్పుడు ఆ ఊసే లేదు..

## కాంగ్రెస్ ఎగవేత, కోతల ప్రభుత్వం

## అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

## కాంగ్రెస్ సర్కారుపై హరీశ్‌రావు విమర్శలు



కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు ఎకరానికి రూ.5వేలు వస్తుండేదని.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రూ.7500 ఇస్తామని గొప్పలు చెప్పిందని.. అధికారంలోకి వచ్చాక ఆ ముచ్చట లేదని.. ఇచ్చే రూ.5వేల ఊసెత్తడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు.

2

గరిష్ట విద్యుత్ ఉత్పత్తికి

# చర్యలు చేపట్టండి

## ప్రజలకు అవసరాలకనుగుణంగా నిబద్ధతతో పనిచేయండి

## నిర్లక్ష్యానికి, అలసత్వానికి తావు ఇవ్వొద్దు

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



కృష్ణా, గోదావరి నదీ పరివాహక ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాల్లో నమోదవుతున్న వర్షపాతాలను దృష్టిలో ఉంచుకుని జల విద్యుత్ కేంద్రాల్లో గరిష్ట విద్యుత్ ఉత్పత్తిని సాధించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని హైడల్ ప్రాజెక్టుల సీఈలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

2

# ఆరోగ్యశ్రీ కార్డు కోసం కసరత్తు

## మార్గదర్శకాల తయారీకి ఓ కమిటీ ? సవరణలపై కమిటీపై అధ్యయనం

## ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్న ఆరోగ్యశాఖ

హైదరాబాద్,ఆగస్టు 10, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్యారోగ్యశాఖ కసరత్తు చేస్తున్నది. ఆరోగ్య శ్రీ కార్డుల ఎంపికకు మార్గదర్శకాల తయారీ కోసం త్వరలోనే ఓ కమిటీని నియమించనున్నారు. ఈ కమిటీ మార్గదర్శకాలను తయారు చేయనున్నది. ఎవరిని అర్హులుగా ఎంపిక చేయాలి? పాత కార్డుల అప్‌డేట్, కొత్త పేర్లు ఎంట్రీ, సవరణలు వంటి అంశాలపై ఈ కమిటీ అధ్యయనం చేయనున్నది. దీంతో పాటు రేషన్ కార్డుతో లింక్ కట్ చేస్తూ అందరికీ స్కీమ్ వర్తించేలా నిబంధనలు ఎలా ఉండాలి? అనే అంశాలపై ఈ కమిటీ స్పష్టమైన మార్గదర్శకాలను తయారు చేస్తుందని అధికారులు చెప్తున్నారు. దీంతో

మిగతా 2లో

కొత్త విమానాశ్రయాల

# ఏర్పాటును పరిశీలిస్తున్నాం

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



2



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## ఆరోగ్యశ్రీ కార్డు కోసం కసరత్తు

పాటు కొత్త వ్యక్తులను గుర్తించేందుకు ఎలాంటి క్రైటేరియాను పొందుపరిచాలి? అనే అంశంపై కూడా స్పష్టత ఇవ్వనున్నారు. ఆరోగ్యశాఖ తయారు చేసే నివేదిక ప్రభుత్వానికి అందజేయనున్నారు. సీఎం అప్రూవల్ తర్వాత ప్రక్రియ మొదలవుతుందని ఓ ఉన్నతాధికారి వెల్లడించారు.ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు రేషన్ కార్డును పరిగణనలోకి తీసుకోకుండా బీపీఎల్(బిలో పవర్టీ లైన్) కుటుంబాలను ఇన్‌కమ్ సర్టిఫికేట్ ద్వారా గుర్తిస్తూనే, ఫీల్డ్ లెవల్ కమిటీ ద్వారా ఎంక్వయిరీలు చేయించనున్నారు. ఆయా ఫ్యామిలీ ఆర్థిక పరిస్థితి ఏమిటీ? వంటి అంశాలపై కూడా సర్కార్ ఆరా తీయనున్నది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 10 లక్షల పై చిలుకు ఆరోగ్యశ్రీ కార్డుల కోసం వెయిట్ చేస్తుండగా, మరో 11 లక్షల దరఖాస్తులు మెంబర్ అడిషన్(అదనపు సభ్యులు చేర్పులు) కోసం పెండింగ్‌లో ఉన్నట్టు ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటికే కార్డులు ఉన్నాళ్లకు అప్‌డేట్ చేస్తూనే, కొత్త కార్డులను పంపిణీ చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 54,45,658 నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ కార్డులుండగా, 35,50,496 స్టేట్ ఫుడ్ సెక్యూరిటీ కార్డులు ఉన్నాయి. ఇప్పుడు 89.96 లక్షల కుటుంబాలకు మళ్లీ కొత్త కార్డులు ఇస్తూనే, ఇప్పటి వరకు అసలు పొందని వాళ్లకీ ఆరోగ్యశ్రీ కార్డులు అందజేయనున్నారు. ప్రభుత్వ అంచనా ప్రకారం దాదాపు 3 కోట్ల మందికి ఈ స్కీమ్ వర్తించేలా ప్లాన్ చేస్తున్నట్టు తెలిసింది. ప్రస్తుతం ఆరోగ్య శ్రీకి ప్రతి ఏటా దాదాపు రూ.1,100 కోట్లు ఖర్చు అవుతుండగా, కొత్త కార్డుల ద్వారా మరో నాలుగైదు వందల వరకు ఖర్చు పెరుగుతుందని ఆఫీసర్లు అంచనా వేస్తున్నారు.

## తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటును పరిశీలిస్తున్నాం:

హైదరాబాద్: తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటును పరిశీలిస్తున్నామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఏవియేషన్ సెక్యూరిటీ కల్చర్ వీక్ జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మొక్కలు నాటారు. ఏవియేషన్ సెక్యూరిటీ కల్చరల్ వీక్‌లో భాగంగా 10 కె రన్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శంషాబాద్ విమానాశ్రయానికి చంద్రబాబు హయాంలోనే బీజం పడిందని, అప్పుడు ఇంత భూమి ఎందుకు కేటాయించారంటూ విమర్శలు చేశారని, బాబు దూరదృష్టితోనే అంతర్జాతీయ స్థాయిలో శంషాబాద్ విమానాశ్రయానికి పేరు వచ్చిందని ప్రశంసించారు. విమానాశ్రయాల భద్రతలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని పిఎం మోడీ పిలుపునిచ్చారని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని రామ్మోహన్ నాయుడు కోరారు.

## గరిష్ట విద్యుత్ ఉత్పత్తికి చర్యలు చేపట్టండి

హైదరాబాద్ : కృష్ణా, గోదావరి నదీ పరివాహక ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాల్లో నమోదవుతున్న వర్షపాతాలను దృష్టిలో ఉంచుకుని జల విద్యుత్ కేంద్రాల్లో గరిష్ట విద్యుత్ ఉత్పత్తిని సాధించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని హైడల్ ప్రాజెక్టుల సీఈలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క థర్మల్, హైడల్ విద్యుత్తు ఉత్పాదనకు సంబంధించిన ఆ శాఖల సీఈలతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. థర్మల్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించి ప్రతి ప్లాంట్‌లో కనీసం 17 రోజుల విద్యుత్ ఉత్పాదనకు సరిపడా బొగ్గు నిల్వలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మనమంతా నిబద్ధతతో, మనసుపెట్టి పనిచేయాలన్నారు. నిర్లక్ష్యానికి, అలసత్వానికి, ఆలస్యానికి తావు ఇవ్వొద్దన్నారు.విద్యుత్ శాఖలో పని చేయడం అంటే ప్రజల కోసం నిరంతరం పనిచేయడమే. విద్యుత్ శాఖ అంటేనే 24/7 పనిచేసే అత్యవసర శాఖ అని అధికారులు, సిబ్బంది గుర్తుంచుకోవాలన్నారు. సమాజానికి వెలుగులు ఇచ్చే శాఖలో పనిచేస్తున్నామని పూర్తిగా సేవా దృక్పథంతో కూడిన బాధ్యతల్లో ఉన్నామని సిబ్బంది గుర్తించాలన్నారు. ఎవరికైనా సమస్యలు ఉంటే వినేందుకు, వాటిని పరిష్కరించేందుకు 24 గంటల పాటు తాను అందుబాటులో ఉంటానని డిప్యూటీ సీఎం.. విద్యుత్ శాఖ మంత్రి అధికారులు, సిబ్బందికి భరోసా ఇచ్చారు.

## బీజేపీ నేతలకు ఏమైంది...

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త.. అటు ఎమ్మెల్యేలు రాలేదు.. ఎమ్మెల్సీలూ రాలేదు. దీంతో మరోసారి ప్రచారం మొదలైంది. పార్టీ పెద్దలు, ఎమ్మెల్యేల మధ్య గ్యాప్ పెరిగింది అని.. మరి జరుగుతుంది కదా.. పార్టీ పెద్దలంతా వచ్చి.. నేతలు రాకపోతేమరి మీటింగ్‌కు ఎందుకు రాలేదు అంటే.. ఒక్కొక్కరిది ఒక్కో రీజన్.. పార్టీ ఆఫీస్‌కు కూత వేటు.. అంటే పిలిస్తే పలికేంత దూరంటో ఉండే రాజాసింగ్ కూడా.. పార్టీ ఆఫీస్ మొఖం చూడలేదు. చాలా రోజులుగా పార్టీ ప్రజాప్రతినిధుల్లో ఓ రకమైన అలక కనిపిస్తోంది. పార్టీ యాక్టివిటీస్‌లో తమను ఇన్‌వాల్వ్ చేయడం లేదని. అందుకే ఈ మీటింగ్‌కు లైట్ తీసుకున్నారనేది టాక్. నిజానికి తెలంగాణలో గతంలో కంటే మంచి పోజిషన్‌లో ఉంది. దానిని మరింత మెరుగుపరుచుకునే చాన్స్ తీసుకోవడం లేదు. ఎందుకంటే త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయి. ఈ టైమ్‌లో లీడర్సంతా కలిసికట్టుగా ఎన్నికలకు రెడీ కావాలి. కానీ ఆ పరిస్థితులు లేవు. హైకమాండ్ కూడా ఇవన్నింటిని పరిశీలిస్తూనే ఉంది. అందుకే ఇలాగైతే కష్టమన్న భావనకు వచ్చినట్టుంది. అందుకే నేరుగా బీఎల్ సంతోష్‌తో పాటు మరికొంత మంది అగ్ర నేతలు ల్యాండ్ ఆయ్యారు.పార్టీ కార్యక్రమాల్లో ఏం జరుగుతుంది? అంతర్గత వ్యవహారాల్లో ఏం జరుగుతుంది? ఇలా అన్ని అంశాలపై కేంద్ర కార్యాలయానికి రిపోర్ట్స్ అందాలి. కానీ అలా జరగడం లేదనేది కమలనాథుల సర్కిల్స్‌లోనే టాక్ వినిపిస్తోంది. అంతేకాదు అధ్యక్ష బాధ్యతల మార్పు కూడా మరోసారి తెరపైకి వచ్చింది. అయితే 2028లో రాష్ట్రంలో అధికారంలోకి రావడమే అసలు టార్గెట్ అని తెలుస్తోంది.హైకమాండ్ దూరదృష్టితో ఉంటే.. లోకల్ నేతలు మాత్రం పరస్పర ఆరోపణలు, విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. మీకు మీరే.. మాకు మేమే అనే తీరు అర్థవంతంగా కనిపిస్తోంది. అధ్యక్ష పదవి కోసం రెండుగా చీలిపోయారు నేతలు. కొత్త, పాత అంటూ రెండు గ్రూప్‌లు కట్టేశారు.. మరి అసలు పరిస్థితేమో ఇలా ఉంది. పార్టీ పెద్దలేమో భారీ ఆశలతో వస్తున్నారు. ఇప్పటికైనా గ్రౌండ్ రియాలిటీ తెలుసుకొని నేతలను చక్కదిద్దకపోతే పరిస్థితులు మెరుగవ్వడం పక్కన పెడితే.. మరింత దిగజారడం ఖాయం.

## బిఆర్ఎస్ అంటే బంగ్లాదేశ్ రాష్ట్ర సమితి..

హైదరాబాద్ ఆగస్టు 10: బీఆర్ఎస్ అంటే బంగ్లాదేశ్ రాష్ట్ర సమితి అంటూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అభివర్ణించారు. బీఆర్ఎస్ ఒక కాలం చెల్లిన పార్టీ (ఔట్ డేటెడ్ ) అని విమర్శించారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం వార్తలపై ఆయన తీవ్రంగా స్పందించారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం మీడియా సృష్టే అని కొట్టిపారేశారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటివరకు విలీనం అలాంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నాయకులు ఢిల్లీ వచ్చేది కవితను కలిసేందుకు మాత్రమే అని తెలిపారు. బెయిల్ మంజూరు చేయడం అనేది ప్రభుత్వం చేతిలో ఉంటే ఇక లా ఎందుకు? కోర్టు ఎందుకు? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్‌ను రేవంత్ రెడ్డి జైల్లో వేస్తారనే నమ్మకం ఉందని, కేటీఆర్ చేసిన అరాచకాలు, అవినీతి అందరికీ తెలుసునని అన్నారు . తనతో సహా బీజేపీ కార్యకర్తలను కేటీఆర్ హింసించిన, జైల్లో వేసిన తీరును ఎవరూ మర్చిపోలేదని అన్నారు.రేవంత్‌పై నమ్మకం పోయిన రోజు నుండి కాంగ్రెస్ తో జరగబోయేది యుద్ధమేనని ప్రకటించారు. కెటిఆర్‌ను లోపల వేయకుంటే కాంగ్రెస్‌కు గడ్డు కాలం తప్పదని హెచ్చరించారు. కవిత బెయిల్‌కు, బీజేపీకి ఏం సంబంధమని ప్రశ్నించారు. సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీకి సంబంధముందా అని ప్రశ్నించిన ఆయన కోర్టు విషయాలను పార్టీతో ముడిపెట్టడం సరికాదని హితవు పలికారు. నిజాయితీగా పనిచేసే ఐఏఎస్‌లకూ నేటికీ పోస్టింగ్ ఇవ్వడం లేదని అన్నారు. బీఆర్ఎస్ కు కొమ్ముకాసిన ఐఏఎస్ లకే మళ్లీ మంచి పోస్టింగులిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్‌కు, బీఆర్ఎస్‌కు తేడా లేకుండా పోయిందని విమర్శించారు. అతి తక్కువ టైంలో ప్రజా వ్యతిరేకత చూరగొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని చెబుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని బండి సంజయ్ స్పష్టం చేశారు. పంచాయతీలకు నిధులిచ్చే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, ఏకగ్రీవ పంచాయతీలకు కూడా ప్రోత్సహక నిధులివ్వడం లేదని అన్నారు. కేంద్ర నిధులతోనే పంచాయతీలు నడుస్తున్నాయని ఆయన తెలిపారు. గతంలో వక్ఫ్ బోర్డు భూములను కాంగ్రెస్, ఎంఐఎం నేతలు చాలా చోట్ల కబ్జా చేశారని అన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందితే. వాస్తవాలన్నీ బయటకు వస్తాయని తెలిపారు.


# ఫైలేరియా, నులిపురుగుల నిర్మూలనకు కట్టుబడి ఉన్నాం

హైదరాబాద్ : తెలంగాణలో ఫైలేరియా, నులిపురుగుల నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. రాష్ట్రంలో సంగారెడ్డి, మహబూబాబాద్ జిల్లాలలో 14 ఆరోగ్య కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.జాతీయ ఫైలేరియా, నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కేంద్ర ఆయుష్, వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి ప్రతాప్ రావు జాదవ్ అధ్యక్షతన నిర్వహించిన వర్చువల్ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఫైలేరియా, నులిపురుగుల నివారణకు చేపడుతున్న చర్యలను కేంద్రమంత్రికి వివరించారు. సంగారెడ్డి, మహబూబాబాద్ జిల్లాలో 14 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలలోని ప్రజలకు బోధకాలు, నులిపురుగుల వ్యాధి నివారణకు డీఈసీ, ఆల్బెండజోల్, హైపర్ మెట్టిన్ మెడిసిన్స్‌ను నేటి నుంచి పంపిణీ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.

మెడిసిన్స్ పంపిణీకి 2,600 మంది సిబ్బందికి శిక్షణను ఇచ్చి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేశామని మంత్రి తెలిపారు. అలాగే 2522 మంది డ్రగ్ అడ్మినిస్ట్రేటర్లు క్షేత్రస్థాయిలో సేవలందిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా ఫైలేరియా, నులిపురుగుల నివారణకు చేపడుతున్న చర్యలపై రూపొందించిన అవగాహన కరపత్రాలను, బ్రోచర్లను ఆవిష్కరించారు.

# రూ.7500 భరోసా ఇస్తామన్నారు ఇప్పుడు ఆ ఊసే లేదు..

సిద్దిపేట: కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు ఎకరానికి రూ.5వేలు వస్తుండేదని.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రూ.7500 ఇస్తామని గొప్పలు చెప్పిందని.. అధికారంలోకి వచ్చాక ఆ ముచ్చట లేదని.. ఇచ్చే రూ.5వేల ఊసెత్తడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో 217 మందికి రూ.49.91లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చిన ఎల్లప్పుడూ మీ సేవలో ఉంటానన్నారు. కాంగ్రెస్ ఎగవేత, కోతల ప్రభుత్వమని విమర్శించారు. పెన్షన్‌లు, రైతుబంధు, కల్యాణలక్ష్మిలో రూ.లక్షతో పాటు తులం బంగారం మాటలకే పరిమితమైందన్నారు. రూ.4వేల పెన్షన్ దేవుడు ఎరుగు కేసీఆర్ ఇచ్చే పెన్షన్ రాక రెండు నెలలైందన్నారు.జులై, ఆగస్టు రెండు నెలల పెన్షన్లు రాక ముసలోళ్లు గోసపడుతున్నారన్నారు. ఆడపిల్ల పెళ్లికి ఇచ్చే కల్యాణలక్ష్మి చెక్కురాక ఎనిమిది నెలలవుతుందన్నారు. ఎన్నికలప్పుడు రూ.లక్ష.. తులం బంగారం అని ప్రగల్భాలు పలికారని.. తులం బంగారం దేవుడు ఎరుగన్నారు. కేసీఆర్ ఇచ్చే రూ.లక్ష సైతం ఎగ్గొడుతున్నారన్నారు. అబద్ధాలు, మోసం మాటలతో అధికారంలోకి వచ్చి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని విమర్శించారు. ఆగస్టు నెల సగం అయినా రైతుబంధు లేదన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు జూన్‌లోనే రైతుబంధు పడిందని.. ఫోన్లు టింగ్ టింగ్‌మని మోగాయన్నారు.కేసీఆర్ కంటే కంటే ఎక్కువ ఇస్తా అని అబద్ధాలు చెప్పి అధికారం లోకి వచ్చి మోసం చేసింద్రని ధ్వజమెత్తారు. గ్రామాల్లో చెత్త పేరుకుపోతుందని.. ట్రాక్టర్ డీజిల్‌కు సైతం డబ్బులు లేవన్నారు. సఫాయి కార్మికులకు సైతం డబ్బులు రావడం లేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు చెవుటోని ముందు శంఖం ఊదినట్టుందన్నారు. మధ్యాహ్న భోజనం కార్మికులకు, ఎస్సీ-ఎస్టీ-బీసీ రెసిడెన్షియల్ పని చేసే కార్మికులకు 8 నెలల జీతాలు లేవన్నారు. గ్రామాల్లో కుక్కలు కోరుకుతున్నాయని.. వసతి గృహల్లో ఎలుకలు కోరుకుతున్నాయన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు గ్రామాల్లో చెత్త లేదని.. ఇంటింటికి చెత్త సేకరణ జరిగేదన్నారు. ఇప్పుడు గ్రామాలే చెత్త కుప్పలుగా మారాయని.. పారిశుధ్య నిర్వహణ లేక దోమలు, ఈగలతో డెంగ్యూ సీజనల్ వ్యాధులతో ప్రజలు అవస్థలు పడుతున్నారంటూ హరీశ్‌రావు ధ్వజమెత్తారు.



# 13 న హైదరాబాదులో మాదిగల విజయ దండోరా

## మాదిగలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి.

అక్షరవిజేత,కంగ్టి :ఎస్సీ వర్గీకరణ సాధించి ఢిల్లీ నుంచి హైదరాబాద్ గడ్డపై మొదటిసారి అడుగుపెడుతున్న సామాజిక ఉద్యమ నేత శ్రీ మందకృష్ణ మాదిగకు ఘనంగా స్వాగతం పలికేందుకు ఈనెల 13 తేదీన మాదిగల విజయ దండోరా నిర్వహిస్తున్నట్లు మాదిగ జర్నలిస్టుల పురం జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ మాదిగ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా దండోరా ఉద్యమం నిర్వహించి మాదిగల చిరకాల స్వప్నమైన వర్గీకరణను కృష్ణ మాదిగ అన్నగారు సాధించారు విజయ ఉత్సవంతో హైదరాబాద్ నగరానికి తిరిగి వస్తున్న కృష్ణ మాదిగని స్వాగతం పలుకాలని మాదిగలను కోరనైనది ఊరు ఊరంతా కదిలి ఉప్పెనగ మారి రాజధానికి రావాలని పిలుపునిచ్చారు మాదిగలను హైదరాబాద్ కు తరలించే క్రమంలో ప్రతి మాదిగ జర్నలిస్టులు కూడా క్రియాశీలక పాత్ర పోషించాలని ఎట్టి పరిస్థితుల్లో కూడా తప్పనిసరిగా రాష్ట్ర రాజధానికి తరలి రావాలని కోరుతున్నాం ఏబిసిడి వర్గీకరణ వ్యతిరేకిస్తున్న కొందరు గుండెలు అదిరేలా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పాలకులు వెంటనే అమలు చేసేలా మాదిగల ప్రదర్శన అంత పెద్ద ఎత్తున ఉంటుంది



# అత్యంత పట్టుదల,

## క్రమశిక్షణ కలిగిన ఆదర్శమూర్తి పుంజాల శివశంకర్ !!

అక్షర విజేత నేలకొండపల్లి

మారిశెట్టి వెంకటేశ్వరరావు. అత్యంత పేద కుటుంబంలో జన్మించిన జస్టిస్ పుంజాల శివశంకర్ పట్టుదల, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, దూరద్రష్టి, ద్రుడసంకల్పంతో ఉన్నత శిఖరాలకు ఎదిగిన గొప్ప ఆదర్శమూర్తి అని నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. ఈరోజు పుంజాల శివశంకర్ 95వ, జయంతిని నేలకొండపల్లి మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు తోట శ్రీను అద్యక్షతన నేలకొండపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు హాజరైనారు. ఇంకా ఈకార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాపు సంఘం సీనియర్ నాయకుడు ఆకుల వెంకయ్య, ఏనుగుల శ్రీనువాసరావు, నేలకొండపల్లి మండల మున్నూరు కాపు సంఘం యువజన నాయకుడు ఆకుల నరేష్, నేలకొండపల్లి గ్రామ బిసి నాయకులు గుడిమెట్ల శ్రీనువాసరావు,బడుగు మాధవరావు తదితరులు పాల్గొని నివాళు లు అర్పించారు.



# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ బాధితుడికి అప్పగించిన మర్కుక్ ఎస్ఐ దామోదర్

అక్షర విజేత గజ్వేల్:(మర్కుక్ )పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ సి ఈ ఐ ఆర్ టెక్నాలజీతో సహాయంతో ఫోన్స్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితుడికి మర్కుక్ ఎస్ఐ దామోదర్ అప్పగించారు. ఈ సందర్భంగా మర్కుక్ ఎస్ఐ దామోదర్ మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం చిన్న కిష్టాపూర్ గ్రామానికి చెందిన జైపాల్ రెడ్డి, తన సెల్ ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.సి ఈ ఐ ఆర్ .గవర్నమెంట్ .ఇన్ అనే వెబ్సైట్లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేయడం జరిగింది. సి ఈ ఐ ఆర్ టెక్నాలజీతో ఫోన్ను స్వాధీనం చేసుకుని,శనివారం బాధితుడికి ఫోన్ అందజేయడం జరిగింది ఎవరైతే ఫోన్ పోగొట్టుకుంటే మరియు గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.




# కార్యకర్తలకు అండగా ఉంటా....

అక్షర విజేత గద్వాల్ టౌన్ పార్టీ కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలి.త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి.కేటి దొడ్డి మండలం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడుశనివారం కేటి దొడ్డి మండలంలోని పాగుంట గ్రామంలో గట్టుమీద వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.. అంతక ముందు,పాగుంట శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ.నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా నిర్మోహమాటంగా తన వద్దకు వచ్చి చెప్పాలని ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎనిమిది నెలల్లోనే విఫలం అయిందని అన అన్నారు...ప్రభుత్వంపై ప్రజల నుంచి వ్యతిరేకత మొదలైందని వారన్నారు.త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు.... పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్త కు భవిష్యత్తులో మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు..అనంతరం,బాసు హనుమంతు నాయుడు ను వివిధ గ్రామల పార్టీ కార్యకర్తలు, ప్రజలు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మోనేష్,%వా%.రాము,శేఖర్ాయుడు,తిరుమల,గోవిందు,ఇర్కిచేడు జగదీష్,కృష్ణారెడ్డి,అంజిరెడ్డి, రహిమద్,అనుసర్,పాగుంట లక్ష్మీపతి,ఈర్ల బండ గోవిందు,వీరారెడ్డి,తిరుపతి,కిషన్ రెడ్డి,కొండాపురం ప్రహల్లాద్, ఎన్ .రవి,రాజు నాయుడు,నాగరాజు,నల్లా రెడ్డి,కామేష్, మరియు వివిధ గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# ఎంజీఎంలో ఆస్పత్రి ఆవరణలో శిశువును పీక్కుతిన్న కుక్కలు..!!

వరంగల్ జిల్లా: ఆగస్టు10వరంగల్? జిల్లా కేంద్రంలోని



ఎంజీఎంలో శుక్రవారం సాయంత్రం ఎమర్జెన్సీ వార్డు ముందు ఓ పసిగుడ్డును కుక్కలు ఎక్కడి నుంచో తీసుకు వచ్చి పీక్కుతి న్నాయి. గమనించిన రోగుల బంధువులు వాటిని తరిమి శిశువును అత్యవసర విభాగానికి తీసుకువెళ్లారు. అయితే, అప్పటికే కుక్కలు నడుము కింది భాగం తినడంతో చనిపోయినట్టు డాక్టర్లు చెప్పారు. బతికి ఉన్న శిశువును తీసుకు వచ్చి తిన్నాయా? లేక చనిపోయిన శిశువును తీసుకువచ్చాయా? అనేది తెలియాల్సి ఉంది. అత్యవసర విభాగానికి కొద్ది దూరంలోనే పిల్లల వార్డు కూడా ఉండడంతో అనుమా నాలు కలుగుతున్నాయి. గతంలో సైతం ఇలాంటి ఘటనలు జరిగాయి. శిశువు మృతదేహమును ఎంజీఎం మార్చురీలో భద్రపర్చారు. ఘటనపై ఎంజీఎం అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే, తమ హాస్పిటల్?కు సంబంధించిన శిశువు కాదని, కుక్కలు బయటి నుంచి తీసుకువచ్చి ఉండవచ్చని సూపరిం టెండెంట్? ఒక ప్రకటనలో తెలిపారు..

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

మాజీ ఎంపీపీ పాండు గౌడ్ మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం



అక్షర విజేత గజ్వేల్:(మర్కుక్ )సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎరవల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు చెవిటి సోని శనివారం ఉదయం మరణించారు, ఈ విషయం పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ కమ్మరి బాల్ రాజ్, మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం కు తెలపగా తక్షణమే స్పందించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ధనలక్ష్మి కృష్ణ, బాల్ నర్సయ్య, పరశురాములు, కృష్ణ,శీను, తదితరులు ఉన్నారు.

# పెద్దమ్మ దేవాలయం, వెంకటేశ్వరస్వామికి మంత్రి పొన్నం ప్రత్యేక పూజలు

అక్షర విజేత సిద్దిపేటఅక్కన్నపేట్ మండలం మల్లంపల్లిలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. పెద్దమ్మ దేవాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంత్రి పొన్నం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మల్లంపల్లి రైతు వేదిక క్లస్టర్లో రైతు అనుబంధ రంగాల పథకాల పై అవగాహన సదస్సులో పాల్గొన్నారు. రైతు ఆదాయం పెంచుకోవడానికి ఉన్న వ్యవసాయ అనుబంధ మార్గాలు, పాడి పశువుల పెంపకం, చేపలు, పండ్ల తోటలపై రైతులకు దిశా నిర్దేశం చేశారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## ముగిసిన సప్తాహ భజనలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ జడ్పీ చైర్మన్ గద్వాల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరితమ్మ**



**అక్షర విజేత గద్వాల్ టౌన్** మల్దకల్ మండలం ఆదిశిలా క్షేత్రంలో ఈ నెల 3వ తేదీన ప్రారంభమైన సప్తాహ భజనలు శనివారంతో ముగిశాయి, ముగింపు కార్యక్రమానికి గద్వాల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ జడ్పి చైర్మన్ సరిత తిరుపతయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని ప్రతి సంవత్సరం సప్తాహ భజనలకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందుగద్వాల పట్టణ సమీపంలోని కష్ణానది జలాలను తీసుకొచ్చిఆలయంలో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం దేవాలయం ముందు స్వచ్ఛ దనం - పచ్చ దనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రహ్లాద రావు, కార్యనిర్వహణ అధికారి సత్యాచంద్ర రెడ్డి, అమరవాయి కృష్ణ రెడ్డి, అనిత నర్సింహులు డిటిడిసీ, పెదొడ్డీ రామకృష్ణ, కొండపల్లి తిరుమలేష్ ,పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, గోవిందు, మల్దకళ్ , రాములు, తిమ్మప్ప, బాలు, నాగన్న, సద్దలోనిపల్లి గోపాల్, రామచందర్ రెడ్డి, మహబూబ్ అలీ, భాగవంత, అయ్యప్ప, భాస్కర్ రెడ్డి, రఘుపతి, సత్య, చంద్రశేఖర్, ఏకురాన్న, ఆంజనేయులు, మల్దకల్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## రక్త దానం చేసి...ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడుదాం...

**యువసత్తా లక్ష్మణ్ కుమార్ పిలుపు.**



**అక్షరవిజేత, రంగారెడ్డి బ్యూరో:**రక్త దానం చేసి...ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడుదామని పిలుపునిస్తున్నారు యువసత్తా లక్ష్మణ్..హైదరాబాద్ కు చెందిన రాజు అనే యువకుడికి కాళు సర్జరీ కోసం సిద్దిపేట ఆర్, వి, మ్ ట్రస్ట్ హాస్పిటల్ లో జాయిన్ కాగా ఆయనకు ఏ నెగిటివ్ బ్లడ్ అవసరం కాగా, అతి తక్కువ మందిలో దొరికే బ్లడ్ ఇది, ఏక్కడ దొరకక పోవడం తో షాద్నగర్ కు చేందిన ఫొటో గ్రాఫర్ మహేందర్ యువసత్తా లక్ష్మణ్ కుమార్ ను సంప్రదించగ స్పందించిన ఆయన, కొందుర్గు మండలం కు చేందిన అరేకటిక సమాజానికి చేందిన నాగేష్ ను తీసుకుని సిద్దిపేట లోని ఆర్, వి, మ్ హాస్పిటల్ లో రక్త దానం చేయించడం జరిగింది.ఆపరేషన్ విజయవంతం కాగా,కుటుంబ సభ్యులు ఏంత అర్జన్ట్ గా పని ఉన్న, మాకోసం ఇంత దూరం వచ్చి రక్తదానం చేసిన నాగేష్ ను,సహకరించిన యువ సత్తా లక్ష్మణ్ కుమార్ కు అభినందనలు తెలిపారు.రక్తదాతను కొందుర్గు తాజా వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్,శేఖర్ గౌడ్ ప్రత్యేకంగ అభినందించారు,,, రక్తధానం మానవత్వం తో చే సే మంచి కార్యక్రమం అని, తల్లి జన్మనిస్తే.. రక్త దాత పునర్జన్మ ను ఇస్తాడని ఈ స్పందర్బంగా యువసత్తా లక్ష్మణ్ కుమార్ తెలిపారు...

## తాండూరు బంద్

**వికారాబాద్** బంగ్లాదేశ్లో హిందూవుల పై జరుగుతున్న దాడి కి నిరసనగా తాండూర్ లో బంద్ జరిగింది. వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బంద్ కొనసాగింది.

## కోదాడ మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదాన కార్యక్రమం.

**అక్షరవిజేత కోదాడ.** కోదాడ పట్టణంలోని శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగ కేంద్రంలో మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ దంపతుల ఆధ్వర్యంలో రెండవ కుమారుడు భైరవ రుద్ర పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, మానసిక వికలాంగులు ,అనాధ పిల్లలు ,వృద్దులు లకు సేవ చేయడం ఎంతో పుణ్యం అన్నారు. మనం జరుపుకునే జన్మదిన కార్యక్రమాలు, మ్యారేజ్ డేలు ఇలాంటివి వీరి మధ్యన జరుపుకుంటే ఎంతో సంతోషంగా ఉంటుందని, వీరికి ప్రత్యక్షంగా సేవ చేసినట్టు అవుతుందని అన్నారు. అన్నదాన%శీ% మహా గొప్పదానం, ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం, ఎటువంటి ఆధారం లేనటువంటి వారికి సేవ చేయడం చాలా సంతోషంగా ఉంటుంది, పుణ్యకార్యం అన్నారు. వేడుకల సందర్భంగా వృధా ఖర్చుల కన్నా పేదలకు అన్నదానంతోనే ఆత్మసంతృప్తి చెందుతుందని అన్నారు.వేడుకల సందర్భంగా వృధా ఖర్చులు చేసే దానికన్నా పేదలకు అభాగ్యులకు అన్నదానాలు , ఆర్థిక సహాయం చేయడం సంతృప్తిని కలిగిస్తుందని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు .ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ ,ఎస్సై ప్రవీణ్ కుమార్ తన కుమారుడు పుట్టినరోజు మానసిక వికలాంగుల కేంద్రాల్లో జరుపుకోవడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.



## ఘనంగా పదవి విరమణ కార్యక్రమం

**అక్షర విజేత సిద్దిపేట**శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి.సిద్దిపేట జిల్లాలో యం.టీ సెక్షన్లో డ్రైవర్ గా సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ శనివారం రోజు పదవీ విరమణ పొందిన హోంగార్డు కే. జీవన్ రెడ్డి, ఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ అభినందించి సన్మాన పత్రం మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ అడిషనల్ ఏఆర్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో హోంగార్డుగా యం. టీ సెక్షన్ డ్రైవర్ గా సుదీర్ఘంగా అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినాడని శుభాకాంక్షలు తెలియజేస్తు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పేర్కొన్నారు. ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన హోంగార్డ్స్ సేవలు వినియోగించుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, ధరణి కుమార్, ఆర్ఎస్ఐ బాలకృష్ణ, ఏఆర్ కానిస్టేబుల్ ప్రవీణ్, జిల్లా హోంగార్డు సంఘం అధ్యక్షులు నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఉదయ్ భాస్కర్, మరియు సహచర హోంగార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.



### బాలికల ఉచిత ఉన్నత విద్యకు

## ప్రభుత్వం చట్ట బద్దత కల్పించాలి.....

**అక్షర విజేత గద్వాల్ టౌన్** ఎం వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమాఖ్య టి ఏ ఎస్ ఎస్ గట్టు మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గట్టు మండలం మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల, హనుమంతు నాయుడుజోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ గట్టు మండలం కేంద్రంలో ఎం.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమాఖ్య టి ఏ ఎస్ ఎస్ గట్టు మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా గట్టు మండలం మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల, హనుమంతు నాయుడు హాజరై, ప్రసంగించారు.ఈ సందర్భంగా బాసు శ్యామల మాట్లాడుతూ.బాలికల ఉచిత ఉన్నత విద్యకు ప్రభుత్వం చట్ట బద్దత కల్పించాలి అని బాసు శ్యామల హనుమంతు నాయుడు అన్నారు.రాష్ట్రా ప్రభుత్వం రాజ్యాంగం నిర్దేశించినట్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిరుపేదలకు 25% రిజర్వేషన్లు పకడ్బందీగా అమలు చేసి పేద బాల బాలికలకు నాణ్యమైన విద్యను అందించవలసిన అవసరం ఉంది అని అన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకొని గట్టు మండలానికి రాష్ట్రస్థాయిలో పేరు తీసుకురావాలని అని అన్నారు.. ప్రతి విద్యార్థి బడి బయట కాకుండా బడి లోపల ఉండేలా ప్రతి ఒకరికి అవగాహన కల్పించాలని కోరారు....ఈ కార్యక్రమంలో ఎం.వి ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ భాస్కర్,గురుకుల ప్రిన్సిపల్ శోభ రాణి, ఎం వి ఎఫ్ గద్వాల్ కోఆర్డినేటర్ ఎం సాయికుమార్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



## నా భర్తను నాకు అప్పగించండి

**పెళ్లయిన 6 నెలలకి ఎడబాటు**

**అదనపు కట్నం కోసం ఫోన్లో బెదిరింపులు**

**పోలీసులు కౌన్సిలింగ్ పేరుతో కాలయాపన**

**అక్షర విజేత ఖమ్మం టౌన్:-**పెద్దల సమక్షంలో అగ్నిసాక్షిగా పెళ్లి చేసుకుని 6 నెలలకి పరారీలో ఉంటూ అదనపుకట్నం కోసం ఫోన్లో వేధిస్తున్న నా భర్తను నాకు అప్పగించమని ఓ మహిళ తన ఆవేదనను విలేకరుల ముందు వెల్లబుచ్చింది. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితురాలు మాట్లాడుతూ... మాది కరీంనగర్ జిల్లా, మానుకొండూరు మండలం, అన్నారం గ్రామానికి చెందిన పూదరి నాగేశ్వరరావు కూతురును. నన్ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలం, జడలచింత గ్రామానికి చెందిన కళ్లెం నరసింహారావు కుమారుడు కళ్లెం సునీల్ తో డిసెంబర్ 8, 2023న కుల పెద్దల సమక్షంలో పెళ్లి చేశారు. పెళ్లయిన నెల రోజుల నుండి అదనపుకట్నం కోసం వేధింపులు మొదలుపెట్టి




ఇతర మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని 6 నెలలకే బయటకు వెళ్లిపోయి ఫోన్లో బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించింది. పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసిన కౌన్సిలింగ్ పేరుతో తిప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. మా వివాహం ఖమ్మంలోని ఐఎంఏ హాల్లో జరిగిందని, నా భర్త కూడా ఖమ్మంలోనే ఉంటున్నాడని ఆరోపించింది. జిల్లా అధికారులు స్పందించి నా భర్తను నాకు అప్పగించి న్యాయం చేయాలని వేడుకుంది. ఈ విలేకరుల సమావేశంలో తల్లి పూదరి రమ, మేనమామ గాలి రాము, మేనత్త గాలి రేవతి, పెదనాన్న కోసూరి వీరబాబు, అన్నయ్య మరీదు గోపి పాల్గొన్నారు.

అక్షర విజేత

# ఫైనాన్షియల్ బెదిరింపులకు భయపడి ఆత్మహత్య

**అక్షర విజేత,చొప్పదండి:**చొప్పదండి పట్టణం బాలాజీ నగర్ కు చెందిన మురుకుట్ల రమేష్ తండ్రి భీమరాజు వయసు 49 సంవత్సరాలు గల వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డట్టు చొప్పదండి ఎస్ఐ అనూష తెలిపారు రమేష్ లారీ డ్రైవర్ గా పనిచేస్తు ఒక ఫైనాన్స్ కంపెనీలో లోన్ ద్వారా ఐదు లక్షలకు ఒక లారీ తీసుకున్నాడు మరొక సంవత్సరం తర్వాత 12 లక్షల తోటి మరొక లారీ తీసుకున్నాడు ఇట్టి లోన్ డబ్బులకు సంబంధించి కిస్తీలని కడుతూ వచ్చాడు గత రెండు నెలలుగా వర్షాల కారణంగా లారీలు నడవనందున కిస్తీలకు డబ్బులు లేక కట్టలేకపోవడంతో సదరు ఫైనాన్స్ కంపెనీ వ్యక్తులు రమేష్ ఇంటికి వచ్చి కిస్తులు ఎందుకు కట్టలేదు అని గొడవ చేసి అవమానకరంగా మాట్లాడి కట్టకపోతే లారీలు తీసుకెళ్తాం కానీ చెప్పగా అదే విషయం మనసులో పెట్టుకొని జీవితంపై విరక్తి చెంది ఎనిమిదో తారీకు గురువారం రోజున పురుగుల మందు తాగగా కరీంనగర్ లోని హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ చనిపోయినందున మృతుడి భార్య మురుకుట్ల రాజేశ్వరి ఫిర్యాదు మేరకు చొప్పదండి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనూష తెలిపారు



# దళిత క్రైస్తవులకు ఎస్సీ కుల హోదా ఇవ్వాలి

**కేథలిక్ ఎస్సీ /బీసీ / లేటీ- ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆఫీస్ ఎదుట ప్రార్థనతో నిరసన.**

**-అనంతరం కలెక్టరేట్ ఆఫీస్ లో వినతి పత్రం**

**అక్షర విజేత ఖమ్మం టౌన్ :-** నగరంలో శనివారం కేథలిక్ ఎస్సీ /బీసీ / లేటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించి కలెక్టరేట్ ఆఫీస్ ఎదుట ప్రార్థనతో నిరసన తెలియజేశారు . ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిషప్ శ్రీ శ్రీ సగిలి ప్రకాష్ పాల్గొని మాట్లాడారు . దళిత క్రైస్తవులకు షెడ్యూల్ ఎస్సీ కులాల హోదా ఇవ్వాలని కోరారు . దళితులు సిక్కు , జైన , బౌద్ధ మతం తీసుకున్న వారికి ఎస్సీ హూదా ఉందని 1950 రాష్ట్రపతి పేరా 3 ఉత్తర్వు ద్వారా క్రైస్తవ మతం తీసుకున్న వారికి ఎస్సి హోదా లేదని అనడం ద్వారా రాజ్యాంగం ప్రసాదించిన మత స్వేచ్ఛ హక్కులకు భంగం కలుగుతుందని అన్నారు .74 సంవత్సరాల మత స్వేచ్ఛ హక్కు ఈ వివక్షత రద్దు పరచాలని , దళితులు ఏ మతంలో ఉన్న వారిని ఇంకా అంటరాని వారిగా ఊరికి దూరంగా ఉంచడం అలాగే విద్యా , వైద్య , సామాజిక , సమానత్వం లేక అణచివేతకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు . కావున ఈ పార్లమెంట్ సమావేశాలలోనే దళిత క్రైస్తవ బిల్లును ప్రవేశపెట్టాలి . జస్టిస్ రంగనాథ్ కమిషన్ సిఫార్సు అమలు చేయాలి . భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులకు భంగం



కలిగించే రాష్ట్రపతి ఉత్తర్వుల 1950 లోని పేరా 3నీ తొలగించాలి . దళిత క్రైస్తవులకు , ముస్లింలకు షెడ్యూల్ కులాల ఎస్సీ హోదా కల్పించాలని కోరారు . మాది న్యాయబద్ధమైన పోరాటమని అందరూ సహకరించాలని అన్నారు . భారతదేశంలో అన్ని మతాలకు ప్రాధాన్యత ఉంటుందని మేము భావిస్తున్నాము అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం కేథలిక్ మేత్రాసన బిషప్ సగిలి ప్రకాష్ , ఎస్సీ బీసీ లేటీ కమిషన్ ఫాదర్ శభాష్టియన్ , ఫాదర్ ఎం.రాజు , ముత్తమాల ప్రసాదు , కొమ్ము ప్రసాద్ , రెవరెండ్ ఫాదర్ తప్పెట శౌరి , రెవరెండ్ ఫాదర్ బత్తుల జయరాజు , రెవరెండ్ సిస్టర్ సుందరి , శ్రీమతి పిల్లి సుందరి మరియు మత గురువులు అనేకమంది ఫాదర్లు , సిస్టర్లు , క్రైస్తవులు పాల్గొన్నారు .

# అక్రమ నిర్మాణాలే లక్ష్యంగా చెలరేగిపోతున్న హైడ్రా

**అక్షర విజేత రాజేంద్ర నగర్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ( %న్ణ=ూ% ) దూసుకెళ్తొంది.ప్రభుత్వ ఆస్తులు కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టిన ప్రాంతాల్లో కొరడా ఝుళిపిస్తోంది. అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తూ ఆక్రమణదారుల గుండెల్లో నిద్రపోతోంది. ఫిర్యాదులు అందిన వెంటనే స్పందిస్తూ చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ ఆస్తుల సంరక్షణలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చురుకుగా వ్యవహరిస్తూ ముందుకు వెళ్తున్నారు.రాజేంద్రనగర్ పరిధి శివరాంపల్లిలో హైడ్రా అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తోంది. చెరువును ఆక్రమించిన కబ్జాదారులు ఏకంగా ప్లాట్లు వేసి నిర్మాణాలు చేపట్టారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. దీంతో సీఎం ఆదేశాల మేరకు ఇవాళ(శనివారం) తెల్లవారుజాము నుంచే హైడ్రా రంగంలోకి దిగింది. కూల్చివేతలు మొదలుపెట్టింది. అక్రమ నిర్మాణాల తొలగింపును వారు అడ్డుకోకుండా పోలీసులు భారీగా మోహరించారు. ఆ ప్రాంతానికి ఎవరినీ రానివ్వకుండా పటిష్ఠ బందోబస్తు మధ్య భవనాలు కూల్చివేస్తున్నారు.మంగళవారం రోజున కూడా గాజుల రామారం చింతలచెరువు బఫర్ జోన్లో 52 అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. బఫర్ జోన్తో సహా 44.3ఎకరాల విస్తీర్ణంలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను స్థానికుల ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి తొలగించారు. అలాగే ఈనెల 7న జూబ్లీహిల్స్ నందగిరిహిల్స్ లేఅవుట్లోని పార్కు స్థలంలో



అక్రమ నిర్మాణాలను సైతం హైడ్రా సిబ్బంది తొలగించారు. పార్కు స్థలంలో పాన్, కిరాణ దుకాణాలు, మరుగుదొడ్డు నిర్వహిస్తున్నారని అందిన ఫిర్యాదు మేరకు చర్యలు చేపట్టారు. మొత్తం 17 తాత్కాలిక నిర్మాణాలను కూల్చివేసి 885చదరపు గజాల స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఇదే తరహాలో వరసగా ఆక్రమణల తొలగింపు ఉంటుందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్తున్నారు. పార్కు స్థలాలు, చెరువుల సహా ఇతర ప్రభుత్వ ఆస్తులు ఆక్రమిస్తే చర్యలు తప్పవంటూ హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం స్థలాలు కబ్జాకు గురైనట్లు ఎవరి దృష్టికి వచ్చినా వెంటనే 18005990099, 040-29560509, 040-29560596, 040-29565758, 040-29560593 5 చేయాలని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని ఆయన చెప్పారు. అలాగే తనను వ్యక్తిగతం కలిసేందుకు 7207923085నంబర్కు మెసేజ్ చేయాలని తెలిపారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన రాణా ప్రతాప్ రెడ్డి

**అక్షర విజేత దుగ్గొండి**నర్సంపేట నియోజకవర్గ దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన గడ్డమీది రజితఅనారోగ్య కారణంతో మృతి చెందగా వారి దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరై రజిత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సహాయం అందించిన వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వారి వెంట దుగ్గొండి మండల నాయకులు బుసాని రమేష్ , సందీప్ రమేష్ అధ్యక్షులు కొనకటి నవీన్ , బీజేపీ నాయకులు అబ్బరబోయిన రాజు , బానోత్ రాజేందర్ , ఎర్ర రాజు , సప్తగిరి , అన్వేష్ , భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు,



# తపాలా సేవల పై గ్రామీణ ప్రజలకు అవగాహన

**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం పోసాన్పల్లి గ్రామ పోస్ట్ ఆఫీస్ నందు డాక్



కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ స్థానిక సబ్ పోస్ట్ మాస్టర్ వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో జనగామ వెస్ట్ సబ్ డివిజన్ మెయిల్ వర్సెర్ భిక్షపతి హాజరై తపాల శాఖ ప్రజలకు అన్ని విధాలుగా ఉపయోగపడుతుంది పలు రకాల సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి అందులో రికరింగ్ డిపాజిట్ సేవింగ్స్ బ్యాంక్ టైం డిపోసిట్, గ్రామీణ తపాల జీవిత బీమా, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ అలాగే 10 సం లోపు ఆడ పిల్లలకు సుకన్య సమృద్ధి యోజన పథకం, ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకులో 555 రూపాయలకు 10 లక్షల ప్రమాద బీమా 749 రూపాయలకు 15 లక్షల ప్రమాద బీమా వీటి గురించి గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు సంతోష్ కుమార్, నర్సయ్య, శ్రీనివాస్, నర్సింహులు, అఖిల్, రమేష్, ప్రశాంత్, పాల్గొన్నారు.

# ఆత్మహత్యకు పాల్పడ్డ వ్యక్తి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**అక్షరవిజేత,చొప్పదండి:**చొప్పదండి మండల కేంద్రంలోని లారీ డ్రైవర్ మురికుంట్ల రమేష్ ఆత్మహత్య చేసుకోగా తక్షణ సహాయం కింద వారి కుటుంబ సభ్యులకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మండల కాంగ్రెస్ నాయకులతో అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి శంకర్, మావురపు రాములు, నిజాంపురం చందు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 49.91లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**అక్షర విజేత సిద్దిపేట**సిద్దిపేటలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే హరీశ్ రావు 217 మందికి రూ. 49.91లక్షల వేల సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చిన ఎల్లప్పుడూ ప్రజల సేవలో ఉంటానని అన్నారు. జులై, ఆగస్టు రెండు నెలల పెన్షన్లు రాక ముసలోళ్లు గోస పడుతున్నారని అన్నారు. ఆడపిల్ల పెళ్ళికి ఇచ్చే కళ్యాణ లక్ష్మి చెక్కులు రాక 8 నెలలు అవుతుందని విమర్శించారు.



అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## దేవరకొండలో విద్యుత్ తీగల తాకిన చెట్లు తొలగింపు..

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండలో వర్షాకాలం కావడంతో విద్యుత్ తీగలకు చెట్లు ఉండడం వలన



ముందు జాగ్రత్తగా దేవరకొండ విద్యాశాఖ వారు శనివారం ఉదయం 8 గంటల నుంచి 1 గంట వరకు చెట్లు తొలగించడం జరిగినది.

## మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదిన వేడుకలు



**అక్షర విజేత వీపనగండ్ల:**వీపనగండ్ల మండల కేంద్రంలో శనివారం నాడు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదిన సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ అర్హులైనటువంటి వ్యక్తులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేయడం జరిగిందని వారు అన్నారు. ఇదే కాకుండా కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం అనునిత్యం వెన్నంటూ ఉంటదని వారు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వంగల వెంకటరెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాము రాజశేఖర్,గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్క విష్ణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గంగిరెడ్డి,ఎత్తం కృష్ణయ్య,ఎస్ వెంకటయ్య,సమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి,ముదిగొండ గోపి,కావలి మహేష్,కత్తుల వీరస్వామి,యాదయ్య,సంగ్యం వెంకటయ్య, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంగినేనిపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటి అధ్వర్యంలో మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదిన వేడుకలు

**అక్షర విజేత వీపనగండ్ల:** వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో శనివారం నాడు గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ఉన్నతమైన పదవులను సైతం వదులుకొని రాష్ట్ర సాధనంలో ప్రముఖ పాత్ర పోషించాడు. పేద ప్రజల కోసం అనునిత్యం ప్రజలే నా సర్వస్వం అంటూ కొల్లాపూర్ నియోజక వర్గంలో నిత్యం తపిస్తూ ఉండే వ్యక్తి అని ఆయన అన్నారు. జన్మదిన వేడుకలు అయిపోయిన వెంటనే సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వికలాంగుల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల మోహన్,మాజీ సర్పంచ్ మౌలాలి,మాజీ ఉప సర్పంచ్ లక్ష్మయ్య,మీసాల కురుమయ్య,వడ్డే నాగరాజు,ముత్యాలు, జెనార్దన్ రెడ్డి,మీసాల జయరాం,అశోక పాల్గొన్నారు.



# తొర్రూరులో దొంగల హల్‌చల్

**మెయిన్ రోడ్డు షాపులె టార్గెట్...**

**ఒకేసారి రెండు షాపులో దొంగతనం...**

**ఒక్క షాప్ లో సిగరెట్లు చోరీ...మరొక్క షాపులో బట్టలు చోరీ..**

**తొర్రూరు డిఎస్పి సురేష్ బాబు... ఎస్ఐ రాంజీ నాయక్**

**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి**
మెయిన్ రోడ్డులో ఒకేసారి రెండు షాపుల్లో దొంగలు పడ్డ సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భవాని జనరల్ స్టోర్ మరియు పద్మావతి క్లాత్ స్టోర్ రెండు షాపులలో ఒక్కసారిగా ఇద్దరు దొంగలు ముసుగులు వేసుకొని చోరికి పాల్పడ్డారు. శనివారం తెల్లవారుజామున మూడు గంటలకు ఇద్దరు వ్యక్తులు బైక్ పై వచ్చి పొడవాటి గుణపం లాంటి కట్టర్ తో షాప్ తాళాలు పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న తొర్రూరు డిఎస్పీ సురేష్ బాబు,ఎస్సై రాంజీ నాయక్, రెండు షాపులను సందర్శించిన వెంటనే క్లూస్ టీమ్ ను పంపించి వివరాలు సేకరిస్తున్నారు.ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై రాంజీ నాయక్ తెలిపారు.




**సిగరెట్ డబ్బాలు దొంగతనం చేశారు**

**సెల్ సింగ్ భవాని జనరల్ స్టోర్ యజమాని**

శుక్రవారం రాత్రి 9 గంటలకు భవాని జనరల్ స్టోర్ షాప్ కు తాళాలు వేసి వెళ్లిపోయాము. శనివారం రోజున షాపు తెరవడానికి వచ్చి చూడగానే శేటర్ యొక్క తాళాలు పగలగొట్టి ఉన్నాయి.దీంతో షాప్ లో ఏమైనా పోయాయని చూసుకున్నాము. కానీ అంత విలువైన వస్తువులు ఏమి పోలేదు కానీ సిగరెట్ డబ్బాలు మాత్రం అధికంగా చోరీకి పాల్పడ్డారు.అదేవిధంగా గళ్ళలోని ?10 కాయిన్స్ కూడా తీసుకువెళ్లారు,వాటితో పాటు సీసీ కెమెరా డివిఆర్ బాక్స్ కూడా దొంగలించారని తెలిపారు.సెల్ సింగ్ భవాని జనరల్ స్టోర్ యజమాని

**పద్మావతి బట్టల షాపులో చోరీ**

**కందకట్ల గోపి,పద్మావతి క్లాత్ స్టోర్ యజమాని**

పద్మావతి బట్టల షాపులో అధికంగా బట్టలు దొంగలించారని షాపు యజమాని వాపొయ్యారు.శనివారం ఉదయం షాప్ ఓపెన్ చేస్తామని చూడగానే షాప్ తాళాలు పగలగొట్టి షాపులో నుండి బట్టలు సంచులు దొంగలించారు. వెంటనే సీసీ కెమెరాలు చూడగా శనివారం తెల్లవారుజామున 3 గంటలకు ఇద్దరు వ్యక్తులు ముసుగులు వేసుకొని దొంగతనానికి పాల్పడ్డారు.షాపులో నుండి సుమారుగా 60 వేల నుండి 70 వేయిల వరకు బట్టలు దొంగళించారు.వెంటనే పోలీసులకు సమాచారాన్ని అందవేశము.



# గీతకార్మికుల బాగోగులు ఎక్సైజ్ మంత్రికి పట్టవా..

**తెలంగాణ రాష్ట్ర సంఘం అధ్యక్షులు రామన్ గౌడ్.**

**అక్షర విజేత,పెబ్బేరు:**హైదరాబాద్ లోని నక్లెస్ రోడ్డు వద్ద గల నీరా కేఫ్ ని టెండర్ వేస్తూ ఆగస్టు 6 న టూరిజం శాఖ ప్రకటన విడుదల చేసింది. దీనిని వెంటనే విరమించుకోవాలని గౌడజన గీతకార్మిక తెలంగాణ రాష్ట్ర సంఘం అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రామన్ గౌడ్ డిమాండ్ చేస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసారు.గత ప్రభుత్వ హయాంలో కూడా ఇలాగే ప్రకటన ఇవ్వడంతో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గౌడ సంఘాలు అన్ని కలిసి సెప్టెంబర్ 23,2023 న రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి సంబంధిత అధికారులకి, ప్రభుత్వానికి మెమోరండం ఇచ్చాము.ఆ ప్రక్రియ ను వెంటనే నిలిపివేశారు.మళ్లీ ఈ ప్రభుత్వంలో తిరిగి ప్రకటన ఇవ్వడం ఎంతవరకు సబబు అని,ఈ విషయంపై రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలసిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి కేటాయించిన 25 కోట్లు రూపాయలు నీరా కేఫ్ కి ఖర్చు చేశారు.ఇది కల్లుగీత కార్మికులకు సంబంధించిన ఆస్తి. ప్రైవేట్ వాళ్లకి ఎలా అప్పగిస్తారని, 2024- 25 బడ్జెట్లో కూడా నీరాకు 25 కోట్ల కేటాయించారు. అందుకని ఈ స్థలం తో పాటు మొత్తం కేప్ ని టాడీ కార్పొరేషన్ కి అప్పగించి అభివృద్ధి చేయాలని,గీత కార్మికుల ఉపాధి కోసం ఇది పాటుపడాలి.ఈ విషయమై 13 జూన్ 2024 న మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్,జూపల్లి కృష్ణారావు,బుర్ర వెంకటేశం %ఙూూ% , టూరిజం సెక్రటరీ లకు రాష్టంలోని అన్ని కల్లుగీత కార్మిక సంఘులు తరఫున వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అయినా ఈరోజు టెండర్ ప్రకటన వచ్చింది. బీసీ సంక్షేమ శాఖ మాత్యులు,ఎక్సైజ్ శాఖ మాత్యులు వెంటనే జోక్యం చేసుకొని దీనిని నిలిపివేయాలని, కల్లుగీత కార్మికులకు ఉపయోగపడే విధంగా దీనిని అభివృద్ధి చేయాలని ఎస్.రామన్ గౌడ్ అన్నారు.ఎక్సైజ్ మినిస్టర్ జూపల్లి కృష్ణారావుకు కల్లుగీత కార్మికుల బాగోగులు పట్టవా అనిఅన్నారు.రాష్టంలోని లక్షలాది మంది గీత కార్మికులు బతుకుదెరువు కోసం వృత్తిలో ప్రమాదాలు జరుగుతాయని తెలిసి కూడా ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని




ఎక్కుతున్నారు. ఇటీవల సూర్యపేట జిల్లా కోదాడ మండలం ముకుందాపురం గ్రామం లో గీత కార్మికుడు దేశగాని వెంకటేశం గౌడ్ ఆర్థిక ఇబ్బందులతో తాడిచెట్టు పైనే ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయనను కిందికి దింపాలని అక్కడ ఉన్న మరో గీత కార్మికుడు జూలు నాగార్జున గౌడ్ చెట్టు ఎక్కుతుండగా వెంకటేశం పైనుంచి తెగిపడి అమాంతం ఇతనిపై పడడంతో ఇద్దరూ కింద కుప్పకూలిపోయారు.
నాగార్జున గౌడ్ కి మెడ, చాతి పైన బలమైన గాయాలు తగిలాయి. కోదాడ ప్రభుత్వ హాస్పటల్ వైద్యుల సలహా మేరకు హైదరాబాద్ లోని సుప్రజ హాస్పిటల్ లో జాయిన్ అయ్యారు. ఎవరి స్వార్థం వాళ్లు చూసుకుంటున్న ఈ రోజుల్లో తోటి గీత కార్మికున్ని రక్షించడం కోసం ధైర్య సాహసాలు చేసిన నాగార్జున గౌడ్ ని కనీసం పరామర్శించడానికి కూడా సంబంధిత ఎక్సైజ్ మినిస్టర్ జూపల్లి కృష్ణారావు కు తీరిక లేదా,గీత కార్మికుల బాగోగులు చూసుకోవాల్సిన బాధ్యత వారికి లేదా అని అడుగుతున్నాము.ప్రమాదాలు జరిగిన వారికి ఎక్స్‌గ్రేషియా నెలరోజుల లోపు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది.ఈ 8 నెలల కాలంలో 520 మంది ప్రమాదానికి గురయ్యారు 76 మంది చనిపోయారు. ఇంతవరకు ఎవ్వరిని పరామర్శించలేదు.ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదు.పెండింగ్ లో ఉన్న ఎక్స్‌గ్రేషియాలు వెంటనే ఇవ్వాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ సేఫ్టీ కిట్టులు ఇవ్వాలని,మంత్రి మొదటి నుండి గౌడ కులస్తులు గితకార్మికుల వ్యతిరేకి.గతంలో 2004,2009లో మంత్రిగా ఉన్నపుడు కొల్లాపూర్ నియోజకవర్గంలో దాదాపు 20 మందికి పైగా వాల్మీకి (బోయ) కులస్తులకు టి.ఎఫ్.టి లైసెన్స్ ఇప్పించారు.ఇప్పుడు కూడా ఎక్సైజ్ మంత్రిగా ఉంటూ గీతకార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని రామన్ గౌడ్ విమర్శించారు.

## రాజేంద్రనగర్ లో భారీగా అక్రమ కట్టడాల కూల్చివేత

**రంగారెడ్డి**రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్దేవ్పల్లి పోలీస్ స్టేషన్ లో కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని పూర్తిస్థాయిలో భారీ భద్రత బలగాల నడుమ కుల్చివేత కొలిచివేతలు చేపట్టడంతో బహదూర్పుర ఎమ్మెల్యేని మోబిన్ ను అరెస్టు చేయడంతో పూర్తి బలగాలని రంగంలోకి దింపి స్థానిక ప్రాంతాన్ని మొత్తం రాజేంద్రనగర్ డిసిపి ఆధ్వర్యంలో ఆధీనంలోకి తీసుకున్నారు. కాలనీలో ఎవరిని కూడా బయటికి లోనికి రానియకుండా కట్టుదిట్టమైన భద్రతా బలగాలతో పాటు జిహెచ్ఎంసి సిబ్బంది మరియు హెచ్ఎండిఏ ( హైడ్రా ) సిబ్బంది భారీ ఎత్తున మోహరించడం జరిగింది. మీడియా, స్థానిక ప్రజా ప్రతినిధులను సైతం లోనికి అనుమతించకుండా అడ్డుకున్నారు.

అక్షర విజేత

# హలో మాదిగ చలో హైదరాబాద్.. కూరపాటి



అక్షర విజేత ఎర్రుపాలెం:దండోరా దెబ్బకు ఢిల్లీ దద్దరిల్లింది వర్గీకరణ సాధించింది విజయోత్సవంతో ఢిల్లీ నుంచి తిరిగి వస్తున్న కార్యసాధకునికి ఈ నెల 13న హైదరాబాద్ మహానగరానికి విచ్చేయుచున్న ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నకు వీర తిలకం దిద్ది హారతులతో స్వాగతం పలుకుతాం దండోరాయివేసి దండు కట్టి ప్రతి పల్లెనుంచి ఉరకలేస్తూ విరివిగా తరలిరావాలని ఎమ్మెస్ పీ రాష్ట్ర నాయకులు కూరపాటి ప్రభాకర్ మాదిగ పిలుపునిచ్చారు.ఎర్రుపాలెం మండలం చొప్పకట్లపాలెంలలో శనివారం ఎమ్మార్పీఎస్ నిర్వహించిన కార్యక్రమంలో ప్రభాకర్ మాట్లాడుతూ గత 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి మోక్షం లభించిందని అందులో భాగంగా వర్గీకరణ ఫలాలు అందించిన కార్య సాధకునకు అపూర్వ స్వాగతం పలుకుదాం హైదరాబాదులో అంబరాన్ని అంటే సంబరాలు చేసుకుందామని ఆనందం వ్యక్తం చేశారు. అవిశ్రాంతంగా పోరాటం చేసిన యోధునికి మనం ఒక్కరోజు సమయాని కేటాయించి ఆ మహనీయునికి ఘన స్వాగతం పలుకుదాం సయ్యాటలాడుదాం సై సై అంటూ సైన్యముల కదలి రావాలన్నారు.ఇదే సమయంలోవర్గీకరణకు వ్యతిరేకులకు ధరణి దద్దరిల్లేలా డప్పు దరివేద్దాం మన సత్తా ఏమిటో నిరూపిద్దామని మీరంతా సంఘటితంగా తరలిరావాలని ఆదేశించారు. కార్యక్రమంలో సుధీర్ మాదిగ, ఆరుకుట్ల బాబురావు మాదిగ, కూరపాటి వెంకటేశ్వర్లు మాదిగ, మాదిగ యువత , పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



అక్షర విజేత ఎర్రుపాలెం:ఎర్రుపాలెం మండలంలో పలు గ్రామాలకు చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కృషితో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ 3,49,500 విలువైన చెక్కులను ఆయా గ్రామాల నాయకులు సమక్షంలో శనివారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ఇది ప్రజా సంక్షేమం కోసమే పాటుపడే ప్రభుత్వం అని కీర్తించారు. లబ్ధిదారులైన పిల్లి చెన్నయ్య బనిగండ్లపాడు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి బుచ్చిరెడ్డిపాలెం,కుడుముల శ్రీనివాస్ రెడ్డి పెద్ద గోపవరం,శీలం సాంబశివరెడ్డి బుచ్చిరెడ్డిపాలెం,కొత్తపల్లి రత్నకుమార్ బనిగండ్లపాడు, సగ్గుర్తి వెంకట రాములు పెగళ్ళపాడు,మారాబత్తుల ధనమ్మ మామునూరు, సామినేని గోపాలకృష్ణయ్య మామునూరు,బండ్లమూడి రాఘవయ్య గుంటుపల్లి గోపవరం,ఎదురు పుల్లారెడ్డి లక్ష్మీపురం వాసులు చెక్కుల అందుకున్న లబ్ధిదారులు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారు నరసింహారావు,సీనియర్ నాయకులు అనుమోల వెంకట కృష్ణారావు,షేక్ జానీ పాషా, దేవరకొండ రాజీవ్ గాంధీ, పిచ్చిరెడ్డి,జంగా పుల్లారెడ్డి, శీలం అంకిరెడ్డి,వెంకటరెడ్డి, దేవరకొండ శ్రీనివాసరావు, వెంకటేశ్వర్ రెడ్డి,పర్వత రెడ్డి, తలపురెడ్డి వెంకటరెడ్డి, సత్యనారాయణరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు

# రేపటి విద్యార్థి లోకానికి మార్గదర్శి.

లెక్చరర్స్ కు, ఉపాధ్యాయ లోకానికి ఆదర్శం.

సమాజాన్ని శక్తివంతంగా మార్చేది కేవలం విద్య మాత్రమే.

స్టేట్ లెవల్ ఉత్తమ కళాశాలగా గుర్తింపు మార్చిన ఘనత ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డిదే:వెంకటరమణ.

కల్వకుర్తి నియోజకవర్గానికి సువర్ణాధ్యాయం:లెక్చరర్ సదానందం గౌడు.

ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డికి ఘనంగా

ఆత్మీయ వీడ్కోల సమావేశం.

అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:సమాజాన్ని శక్తివంతంగా మార్చేది కేవలం విద్యకు మాత్రమే ఉందని అన్నారు ప్రిన్సిపాల్ ఎర్రబైరు సురేందర్ రెడ్డి. కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహించి,బదిలీపై హైదరాబాద్ వెళుతున్న సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్కర్నూల్ విద్యాధికారి వెంకటరమణ విద్యావంతులు సుధాకర్, బాలయ్య ,వెంకటేశ్వర్లు, డాక్టర్ శివరాం హాజరయ్యారు .ఈ సందర్భంగా %ణ×జూ% వెంకటరమణ మాట్లాడుతూ,,,ఎందరో లెక్చరర్స్ కు,ఉపాధ్యాయ లోకానికి ఆదర్శం అన్నారు. రేపటి విద్యార్థి లోకానికి మార్గదర్శి అని గుర్తు చేశారు.కల్వకుర్తి జూనియర్ కళాశాలను స్టేట్ లెవల్ లో ఉత్తమ కళాశాలగా గుర్తింపుగా మార్చిన ఘనత కేవలం మా ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి కే దక్కిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు.సురేందర్ రెడ్డి ప్రిన్సిపాల్ గా విధులు చేపట్టినప్పటి నుండి కల్వకుర్తి నియోజకవర్గానికి సువర్ణాధ్యాయంగా చెప్పవచ్చని అభివర్ణించారు.సురేందర్ రెడ్డి ఎక్కడున్నా తమ ఉనికితో ఆ ప్రాంతాన్ని శక్తివంతంగా మారుస్తారని వర్ణించారు.కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే క్యాంపస్ రూపురేఖలు మార్చేశారని తెలిపారు. 'కాలేజీ భవనంలోని గోడలను అందంగా తీర్చిదిద్దారన్నారు.



ఉద్వేగబరితమైన విద్యార్థిని విద్యార్థులు.

కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహించి హైదరాబాద్ బదిలీపై వెళ్తున్న ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి పై పూర్వ విద్యార్థులు, ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు ఒకానొక సందర్భంలో ఉద్వేగబరితమయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ,,గత రెండున్నరేళ్లుగా కల్వకుర్తి కాలేజీ ప్రిన్సిపాల్గా ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురయ్యారు విద్యార్థిని విద్యార్థులు. ఇలాంటి నిజాయతీ, నిబద్ధత గల ప్రిన్సిపాల్ను ఎవరూ చూసుండరు అని కళాశాల లెక్చరర్ సదానందం గౌడు గర్వంగా చెబుతున్నారు. ప్రభుత్వంతో సంబంధంలేకుండానే దాతలు మరియు మలబారు గోల్డ్ ట్రస్టు ద్వారా 40 లక్షల రూపాయలు వచ్చిన నిధులను నిజాయతీగా ఖర్చు పెట్టి కాలేజీ క్యాంపస్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. తన సొంత డబ్బులను కూడా వెచ్చించి ఎన్నో కార్యక్రమాలను పూర్తి చేయించారని చెబుతూ ఎమోషనల్ అయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ సాంబయ్య గౌడ్, రాజేందర్, శంకరయ్య ,కవి పండితులు రాచూరి శ్రీశైలం, రఘు రాములు గౌడ్ ,కుంభం కృష్ణయ్య, కొమ్మగోని సీనయ్య గౌడ్ ,డాక్టర్ శివరాం, హనుమంత రెడ్డి ,హెచ్ఎం నిర్మల ,హెచ్ఎం ప్రసూన మేడం, కళాశాల అధ్యాపకులు వేణు సార్, రమాకాంత్,మల్లేష్ ,భీమేష్ ,రాజేష్ ,శ్రీనివాస్,పరశురాం,బాలరాజ్,మల్లికార్జున్,మహబూబ్ అలీ , జుబేర్ ,బిల్కిస్ ఫాతిమా,లక్ష్మయ్య, లక్ష్మీకాంత్ సాగర్ మొదలగు పాల్గొన్నారు...

## ఖమ్మం నగరంలోని ఎనిమిదవ డివిజన్ వైఎస్ఆర్ కాలనీకి నిధులు మంజూరు



అక్షర విజేత ఖమ్మం టౌన్ :- కార్పొరేషన్ పరిధిలో గల ఎనిమిదో డివిజన్ వైయస్సార్ కాలనీ నందు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు పర్యటించి స్థానిక కార్పొరేటర్ విజ్ఞప్తి మేరకు ప్రజలకు కావాల్సిన అవసరాలు నిమిత్తం సిసి డ్రైన్ సిసి రోడ్లు మరియు ప్రాథమిక పాఠశాల కొరకు విజ్ఞప్తి చేయడం జరిగింది ఆట్టి అవసరాలకు మంత్రిగారు 4 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ కమిషనర్ అగస్త్య మేయర్ పూనుకొల్లు నీరజ ఈ కృష్ణలాల్ స్థానిక కార్పొరేటర్లు సైదులు ,వెంకటేశ్వర్లు, ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## జైనూర్ సీఐ గా ఎల్పుల రమేష్

జైనూర్ : ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ సీఐ గా ఏల్పుల రమేష్ నియామకమయ్యారు.




. అక్షర విజేత, జైనూర్ :నూతనంగా జైనూర్ సీఐ నియమకమైన రమేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జైనూర్ సీఐ రమేష్ కు పోలీసు సిబ్బంది అభినందనలు తెలిపారు. ఇప్పటి వరకు జైనూర్ సీఐ గా విధులు నిర్వహించిన అంజయ్య ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా సిద్దిపేట సీసీఎస్ కు ట్రాన్సఫర్ అయ్యారు. అదేవిధంగా జైనూర్ నూతన ఎస్సైగా డి సాగర్ నియమకమయ్యారు.ఇప్పటి వరకు జైనూర్ ఎస్సై గా విధులు నిర్వహించిన సందీప్ కుమార్ కూడా బదిలీ అయ్యారు. వాంకిడి %వానూ% గా పని చేసిన డి సాగర్ జైనూర్ ఎస్సై గా నియామకమయ్యారు.

## 10శాతం రాయితీ తో అద్దెకు ఆర్టీసీ బస్సులు



అక్షర విజేత నర్సంపేట/ శ్రావణమాసం సందర్భంగా సెప్టెంబర్ 3వ తేది వరకు పెళ్లి ముహుర్తాలు అధికంగా ఉన్నాయని బస్సులు అద్దెకు ఇచ్చేందుకు నర్సంపేట డిపో సిద్ధంగా ఉందని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి తెలిపారు. ప్రజలకు సురక్షితమైన ప్రయాణం అతి తక్కువ ఖర్చుతో 10%రాయితీ తో ఎలాంటి డిపాజిట్ లేకుండా పెళ్లిళ్లకు, శుభాకార్యలకు పల్లెవెలుగు,ఎక్స్ ప్రెస్ బస్సులను అద్దెకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినయోగ పరుచుకోవాలని కోరారు. పూర్తివివరాలకు 7382853941,7382853744,7382853857 నెంబర్లు సంప్రదించగలరు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# శక్తి పోచమ్మ విగ్రహా ప్రతిష్టాపన

**ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏడవ డివిజన్ గుర్రం గుడా ఆదిత్య నగర్ లో శ్రీశ్రీశ్రీ శక్తి పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన మరియు ఆలయ ప్రారంభోత్సవ, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన మాజీ మంత్రి, అనంతరం కమిటీ సభ్యులు సబితా ఇంద్రారెడ్డి,ని సన్మానించి మెమెంటోను అందజేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా.

**ఏసీపీ ఆధ్వర్యంలో పోలీసుల విస్తృత తనిఖీలు.**

**గంజాయి,డ్రగ్స్ వాడే వారిని ఎవరిని వదలం:ఏసీపీ రంగస్వామి వెల్లడి.**

**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:**అసాంఘిక కార్యకలాపాలు ప్రత్యేక నిఘా సాధించామని తెలిపారు ఏసీపీ రంగస్వామి.సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి



ఐపీఎస్ అదేవిధంగా శంషాబాద్ డిసిపి రాజేష్ ఆదేశాల మేరకు మన షాద్ నగర్ పట్టణంలో రైల్వేస్టేషన్,బస్టాండ్ లలో శుక్రవారం ఏసీపీ రంగస్వామి పర్యవేక్షణలో పట్టణ సిఐ విజయ్ కుమార్,రూరల్ సిఐ సత్యనారాయణతో పాటు సిబ్బందితో కలిసి పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో గంజాయి నియంత్రణ కోసం పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.అసాంఘిక శక్తులపై నిరంతరం పోలీసుల డేగ కన్ను ఉంటుందని షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎసిపి రంగస్వామి స్పష్టం చేశారు.శుక్రవారం సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు నిరంతరంగా ఆయా వ్యాపార కార్యకలాపాలపై ముమ్మర తనిఖీలు నిర్వహించారు...

# ఆలయంలో కూచిపూడి నృత్యం ప్రదర్శన

**అక్షర విజేత, గోపాలపురం** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం రాత్రి రాజమహేంద్రవరం సత్య శ్రావణి నృత్య విద్యార్థులచే కూచిపూడి నృత్యం నిర్వహించారు ఈ కార్యక్రమానికి దేవరపల్లి మండలంలోని భక్తులు హాజరై వీక్షించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ అంబటి శ్రీనివాసరావును ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ఘనంగా సత్కరించారు. దేవరపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి ఆలయం నిర్మించిన తర్వాత ప్రతి శనివారం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు




# భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**

**అక్షర విజేత సంగారెడ్డి** కొండాపూర్ మండలం గిర్మాపూర్ గ్రామం, సదాశివపేట మండలం పెద్ద పూర్ గ్రామంలో బలవంత భూసేకరణ వెంటనే ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు సదాశివపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రీజినల్ రింగ్ రోడ్ భూసేకరణ పోలీసులను పెట్టి రెవెన్యూ అధికారులు సర్వే చేయడం దుర్మార్గమని అన్నారు. రైతులకు నష్టపరిహారం ఎంత ఇస్తున్నారో చెప్పకుండా అధికారులు ఇష్టానుసారంగా సర్వేలు చేయడం సరైనది కాదన్నారు. రెండు పంటలు వండే భూములను బలవంతంగా గుంజుకుంటూ రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని విమర్శించారు. భూసేకరణ చట్టం ప్రకారం రైతుల ఇష్టం లేకుండా సర్వే ఎలా చేస్తారని ప్రశ్నించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ రేటుకు మూడింతలు అదనంగా నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. భూమికి భూమి ఇవ్వాలని భూములు కోల్పోతున్న ప్రతి రైతు కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం,600 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని అన్నారు. రైతుల యొక్క అభిప్రాయాలను రాతపూర్వకంగా ఇచ్చిన వాటి మీద ఎలాంటి సమాధానము అధికారులు చెప్పకుండా దౌర్జన్యంగా సర్వే చేయడం సరైనది కాదు అని అన్నారు. తక్షణమే కలెక్టర్ చొరవ తీసుకొని నష్టపరిహారం ఎంత చెల్లిస్తున్నారో చెప్పాలని అన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండలకార్యదర్శి వి.ప్రవీణ్ నాయకులు రమేష్ గౌడ్ ఏసోబు తదితరులు పాల్గొన్నారు.



## రెండున్నర ఎకరాల పత్తి చేను

# రాత్రికి రాత్రే పీకేసిన దుండగులు

**-భూ వివాదమే కారణమని తెలిపిన భూయజమాని నాగబోయిన కైలాసం.**

**అక్షర విజేత చెన్నారావుపేట**వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,కోనాపురం గ్రామానికి చెందిన నాగబోయిన కైలాసం అనే రైతు గత మూడు సంవత్సరాల నుండి తన పంటను నష్టపోతున్నట్లు తెలిపారు.శుక్రవారం రాత్రి వేళల్లో తన పత్తి పంటను పీకేసినట్లు, గతంలో మొక్కజొన్న చేనుపై గడ్డి మందు కొట్టారని, పెరిగిన వరి నారుని కోసారని, విద్యుత్ మోటార్ను బాయిలో పడేసారని,వారం రోజుల క్రితం ఎకరం పైచిలుకు పత్తిని పీకేయగా స్థానిక చెన్నారావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చినట్లు మళ్లీ అంతలోనే పూర్తి పంటను పికేసినట్లు తెలిపారు. రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నెక్కొండ సిఐ చంద్రమోహన్ మరియు చెన్నారావుపేట ఎస్సై అరుణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగారు.వెంటనే ఘటనకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రైతు మాట్లాడుతూ:గత మూడు సంవత్సరాలు నుండి ప్రతి పంటను నాశనం చేస్తున్నారని, ఇట్టి విషయాన్ని సి.పి. వరకు



కూడా తీసుకెళ్లామని,ఈ వివాదానికి గల కారణం చేస్తున్న వ్యవసాయ భూమి కంటే పట్టాలో ప్రభుత్వ భూమితో సహా ఎక్కువగా ఉండడం, వీరితోపాటు మరొకరు భూమిని కొన్నారని అందులో చేస్తున్న ఉన్న భూమి కంటే ఎక్కువ పట్టాలో ఉందని, తనకు తన పట్టాలో ఉన్నంత భూమిని తనకు ఇవ్వాలని లేదంటే ఏ పంట పండించలేరని, కౌలుకి ఇస్తే కౌలు రైతులను బెదిరిస్తున్నారని రైతు తెలిపారు.వెంటనే పంట నష్టానికి కారకులైన వారిపై,లేని భూమిని మరియు ప్రభుత్వ భూమిని అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# అమరజీవుల ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్ళాలి.

**అక్షర విజేత కోటనందూరు.**ఉపాధ్యాయు ఉద్యమం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన అప్పారి వెంకట స్వామి, దాచూరి రామిరెడ్డి, వత్సవాయి సూర్యనారాయణ రాజు, షేక్ షాబ్జి లాంటి అమరవీరుల ఆశయాలను సాధించడానికి ప్రతీ ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలి అని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కోటనందూరు మండల శాఖ అధ్యక్షులు దాడి గోవిందరావు అన్నారు. శనివారం కోటనందూరు లో మండల విద్యా వనరుల కేంద్రం సమీపంలో ఏర్పాటు చేసిన యాభై వసంతాల ఉత్సవ కార్యక్రమం లో మండల సీనియర్ ఉపాధ్యాయులు,, రిటైర్డ్ ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయుల సమక్షంలో జరిగిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో యూటీఎఫ్ అనేక దశలలో ప్రధాన భూమిక పోషించి ఉద్యమాన్ని ముందుకు తీసుకుని వెళ్ళింది అన్నారు.రిటైర్డ్ ఉపాధ్యాయ బృందం వి. రామలింగం, పి. దాలి నాయుడు, ప్రకాశరావు, వై. వెంకట రమణ లు యూటీఫ్ పతాక ఆవిష్కరణ కార్యక్రమం చేసి వందన సమర్పణ చేసారు. అనంతరం సీనియర్ ఉపాధ్యాయులు ఎం. యర్రా పాత్రుడు, డి చెల్లా రావు అమర వీరుల చరిత్ర, యూటీఎఫ్ ఉద్యమం గురించి ప్రసంగించారు.ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న రోగులకు రొట్టె, పండ్లు, పాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్. కె తాజుద్దీన్ బాబా, ఉపాధ్యాయులు ఎం రమణ మూర్తి, దాడి శివ కుమార్, కె. మురళి నాయుడు, ఎం భారత లక్ష్మి, కె. ఉమారాణి, యూ. వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# అక్రమంగా డంపు చేసిన ఇసుకను పట్టుకున్న పోలీసులు

**అక్షర విజేత సిద్దిపేట** రాజీవ్ రహదారి గాగిల్లాపూర్ కెనాల్ పక్కన మహంకాళి శేఖర్ బాబు, గ్రామం బెజ్జంకి,.గున్నాల సాగర్, గ్రామం గాగిల్లాపూర్.. బింగి చంద్రశేఖర్, గ్రామం గాగిల్లాపూర్ ట్రాక్టర్ ఓనర్ మరియు డ్రైవర్, పై ముగ్గురు వ్యక్తులు కలసి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఎలాంటి వే బిల్లులు లేకుండా అందాజ 85 టన్నుల ఇసుకను అక్రమంగా డంపు చేసి అమ్మడానికి ట్రాక్టర్లో లోడ్ చేయుచున్నారని నమ్మదగిన సమాచారం రాగా సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, బెజ్జంకి పోలీసులు వెళ్లి పట్టుకున్నారు. బెజ్జంకి పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, మొరము, మట్టి అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445 ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.



అక్షర విజేత

# వక్ఫ్ బిల్లు ముస్లింలకు వ్యతిరేకం, రాజ్యాంగ విరుద్ధం

ఖమ్మం ప్రెస్ క్లబ్ లో విలేఖరుల సమావేశంలో ముస్లిం మైనార్టీ ఇంటలెక్చవల్ ఫోరం నేతలు, ముస్లిం మైనారిటీనాయకులు, న్యాయ నిపుణులు.




**అక్షర విజేత ఖమ్మం టౌన్ :-** ఎన్ డి ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లు కేవలం ముస్లిం మైనారిటీలకు వ్యతిరేకమని అదేవిధంగా ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం మైనార్టీ ఇంటలెక్చువల్ ఫోరం నేతల ఆద్వర్యంలో ముస్లిం మైనారిటీ నాయకులు, జమియతే ఇస్లామి హింద్ జే ఐ హెచ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఇలియాస్, ప్రముఖ విద్యావేత్త, న్యాయ నిపుణులు మహమ్మద్ అసద్, మూవ్ మెంట్ ఫర్ జస్టిస్.ఎంపీజే ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం, ఆభిద్ అలీ,ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎన్ఆర్ఐ మహమ్మద్ అబ్దుల్ అజీమ్..ఎహ్ సాన్, ముస్తఖీమ్, జాకీర్తీవ్రంగా విమర్శించారు. శనివారం ఖమ్మం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు..వక్ఫ్ చట్టం, వక్ఫ్ భూమి , వక్ఫ్ బోర్డు గురించి , కేంద్రంలోని పాలకులు వక్ఫ్ లో తీసుకొచ్చిన మార్పులు తదితర విషయాలపై మాట్లాడారు. ఎన్డీఏ భాగస్వామిగా అధిక భాగం అధికారాన్ని కైవాసం చేసుకుని పరిపాలిస్తున్న భారతీయ జనతా పార్టీ తమకింకా భారీ మెజార్టీ ఉందనే భ్రమ లోనే ఉందని, అందుకే ఇంకా ప్రజా వ్యతిరేక, హిందూ బి ముస్లిం ల పాచికలు వేసే... అలవాటులో భాగం గానే ఈ వక్ఫ్ బిల్లు ను ప్రవేశ పెట్టే దుస్సాహసానికి పాల్పడిందని విమర్శించారు.1995 వక్ఫ్ చట్టం లో "వక్ఫ్ " ను పునర్ నిర్వచించడం , వక్ఫ్ బోర్డు ల అధికారాన్ని తగ్గించడం, నిబంధనలను రూపొందించడం లో అధికారం కేంద్రానికి ఇవ్వడం , వక్ఫ్ బోర్డులలో ముస్లి మేతర సభ్యులను చేర్చడం వంటి వాటితో సహా 1995 వక్ఫ్ చట్టంలో భారీ మార్పులను బిల్లు ప్రతిపాదించింది అని వివరించారు. కాగా ఈ వక్ఫ్ సవరణ బిల్లు 2024 ను ఈ ముఖ్యమైన అంశాలు దృష్టిలో పెట్టుకొని చదివితే ఇది ముస్లిం వ్యతిరేకం , రాజ్యాంగ విరుద్ధం , దాంతోపాటు విభజన...అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లిమేతరులు కూడా బోర్డులలో చేర్చుకొనే నిబంధన ఏమిటి ? హిందూ కమిటీలో హిందువులు కానీ వారిని కూడా ఈ బిల్లు తీసుకొచ్చిన వారు అనుమతిస్తారా ? అంటూ ప్రశ్నించారు. తమ సంస్థలు నిర్వహించు కోవడానికి అనుమతించే ఆర్టికల్ 30 యొక్క ప్రత్యక్ష ఉల్లంఘన ఇది. అంతేకాకుండా ఈ బిల్లు ఒక నిర్దిష్ట మత సమూహాన్ని లక్ష్యంగా చేసుకొని రూపొందించారని ఆరోపించారు. ఈ బిల్లు రాజ్యాంగం లోని ఆర్టికల్ 14 ,15, 25 సూత్రాలను ఉల్లంఘిస్తోంది .కేంద్ర ప్రభుత్వానికి ఈ బిల్లును తీసుకొని రావడానికి ఎలాంటి చట్టబద్ధత లేదని దుయ్యబట్టారు. వక్ఫ్ చట్టం లో సవరణ ల ద్వారా వక్ఫ్ బోర్డు లు, వక్ఫ్ కౌన్సిల్ ను నిర్వీర్యం చేసే కుట్ర దాగి ఉందని విమర్శించారు. వక్ఫ్ అంటే ప్రభుత్వాల ఆస్తి కాదూ అది దేవుడి ఆస్తి. వక్ఫ్ భూమికి యజమాని దేవుడు. ఆనాటి రాజులు,నవాబులు మసీదులు, గుడులు , దర్గాళ్ళ అభివృదికి, పడాలు పడ్డా భూములను సాగు యోగ్యత కు గానూ దేవుడి పేరునా వితరణ చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన స్వదేశీ పాలకులు ముస్లింల అభివృద్ధికి , సంక్షేమానికి గజం స్థలం ని కూడా దానం చేయలేదని పేర్కొన్నారు. వందలాది సంవత్సరాల కాలం నుండి ఐక్యమత్యంతో జీవిస్తున్న హిందూ బి ముస్లిం సోదరుల మధ్య మత విబేధాలను సృష్టించడానికి బిజెపి, ఆర్ఎస్ఎస్ లు ఇలాంటి ప్రణాళికను రచిస్తుంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పిదం వల్ల బిజెపి అధికారంలో రావడం జరిగిందని , ఈఅధికారాన్ని కాపాడుకోవడానికి అనేక విధాలుగా చేస్తున్న ప్రయత్నాల్లో ఇది ఒక చర్య గా అభివర్ణించారు. మన రాష్ట్రంలో నిజాం నవాబులు గాని కాకతీయ రాజులు గాని ఇలా గుళ్ళకు , మసీదులకు ,దర్గాలకు భూముల వితరణ దేవుడు పేరు మీద చేశారని , ఈ భూములు 90% పనికిరానివి . వాటిని వినియోగంలో తీసుకొచ్చి సామాజిక అభివృద్ధికి పాటుపడే విధంగా సహాయ, సహకారాలు అందించే లక్ష్యంగా నాటి పాలకులు కృషి చేశారని పేర్కొన్నారు.

.ఆనాడు రాజులు, నవాబులు వితరణ చేసిన భూములు కూడా ప్రభుత్వ భూములలో నుంచి పంచలేదని , తమ సొంత ఆస్తిలో నుండి ఇచ్చారన్నారు . ఈ వక్ఫ్ ప్రళయం వచ్చేంతవరకు కూడా దేవుడు ఆస్తి గానే ఉంటాయని , ఇందులో ప్రభుత్వం తల దూర్చడం తగదన్నారు.మూడవసారి ప్రజలు మోడీ , మోడీ గ్యారంటీని నమ్మని ప్రజలు తగిన మెజార్టీ ఇవ్వకుండా సంకీర్ణ ప్రభుత్వానికి అవకాశం కల్పించారని అన్నారు . తగిన బుద్ధి చెప్పిన కూడా మోడీ తనకి ఇంకా మెజార్టీ ప్రభుత్వం ఉందని అహంకారంతో పోవడం మంచిది కాదని హితవు పలికారు. గత పది ఏళ్లలో ఏనాడు కూడా ఏ బిల్లు విషయంలో కూడా ఓటమి చవి చూడని మోడీ ఈసారి తనకు లేని మెజార్టీ కారణంగానే బిల్లును కమిటీ ముందుకు తీసుకు పోవాల్సిన అవసరం ఏర్పడిన విషయాన్ని గమనించి , ఇకనైనా ప్రజా రంజక విధానాల ద్వారా ప్రజలకు పనికొచ్చే బిల్లులను ప్రవేశపెట్టాలని సూచించారు. దేశంలోని మొత్తం 18 కోట్ల ముస్లిం మైనార్టీల వక్ఫ్ కోసం దేశ స్థాయిలో ఉద్యమిస్తారని వారికి 100 కోట్ల హిందువులు కూడా అండదండలు గా నిలుస్తారని స్పష్టం చేశారు . అలాగే భవిష్యత్తులో హిందువులకు సంబంధించిన దేవుడు మాన్యాల విషయంలో ప్రస్తుత పాలకులు ఇదేవిధంగా ప్రవర్తిస్తే ముస్లింలు వారికి సపోర్ట్ గా నిలుస్తారని హెచ్చరించారు.

## పాటతో పేరెంట్స్ మనసులు గెలిచిన లెక్చరర్.

మనసులు నిండిన మాటలకందని సాంగ్.

చప్పట్లతో హార్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు.

**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:**మాటలతో కాదు,పాటలతో




మనసులను గెలవడం అందరికి రాదు,అది కొందరికే దక్కుతుందని మరోసారి రుజువు చేశారు కొత్తగా వచ్చిన గురుకుల లెక్చరర్ పద్మావతి.కమ్మదనం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో శనివారం ప్రిన్సిపాల్ విద్యుల్లత ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ముందుగా ప్రిన్సిపాల్ హాస్టల్ కు వచ్చిన కొత్త ఉపాధ్యాయులను పరిచయం చేశారు.ఇందులో భాగంగా పేరెంట్స్ ను ఉద్దేశించి ఉపాధ్యాయురాలు, సంగీతం టీచర్ శ్రీమతి పద్మావతి "మాటలకందని భావాలు-మంచి మనసులే చెబుతాయి, " అనే సాంగ్ ను పాడి అటు తోటి ఉపాధ్యాయులను,తల్లిదండ్రుల మనసులు గెలిచారు.మంచి పాట పాడినందుకు ప్రతి ఒక్కరు హార్షం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు...

## వాటర్ ట్యాంక్,పైప్ లైన్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**మల్యాల మండలం నూకపెల్లి డబల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారుల కోసం సరస్వతి గుడి గుట్ట పైన 14 కోట్ల తో నిర్మిస్తున్న 14 లక్షల లీటర్ల వాటర్ ట్యాంక్,పైప్ లైన్ నిర్మాణ పనులను శనివారం ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,మున్సిపల్ చైర్మన్ ఆడువల జ్యోతి పరిశీలించారు.గత 500 ఇండ్ల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 4,500 డబల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులకు సరస్వతి గుట్ట పైన 14 లక్షల లీటర్ల ట్యాంక్ ఏర్పాటు ద్వారా లబ్ధిచేకూరనుందిని ఎమ్మెల్యే డా.సంజయ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కమిషనర్ సమ్మయ్య,డిఈ జలంధర్ రెడ్డి,కౌన్సిలర్లు, నాయకులు,అధికారులు, పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!

**అక్షర విజేత ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలో నీ పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు పత్రాల త్రినేష్ గౌడ్ నూతన గృహప్రవేశానికి శివంపేట మండల మాజీ జెడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా ముఖ్య అతిథులుగా హాజరైనారు. అనంతరం పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు పత్రాల త్రీనేష్ గౌడ్ పబ్బ మహేష్ గుప్తా నుఘనంగా శాలువాతోసన్మానించారు. ఈ కార్యక్రమంలో పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు పాల్గొన్నారు.



## దేవరకొండలో 13 నుండి 15 వరకు

# హర్ ఘర్ తిరంగాను విజయవంతం చేయాలి


**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ.ప్రతి ఒక్కరు ఇంటిపై జాతీయ జెండా ఎగర వేయాలి.హర్ ఘర్ తిరంగా ప్రచారంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునందుకొని ఈనెల 13 నుండి 15వ తేదీ వరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరు త్రివర్ణ పతాకంతో దిగిన సెల్ఫీలను హర్ ఘర్ తిరంగా వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా అంకూరి నరసింహ మాట్లాడుతూ 'హర్ ఘర్ తిరంగా' ప్రచారం రెండేళ్లలో జాతీయ ఉద్యమంగా మారిందని అన్నారు.ఆగస్టు 15 రానున్న నేపథ్యంలో దీని గురించి మోడీ ప్రస్తావించారు గత కొన్నేళ్లుగా దేశంలో ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తి పెరుగుతుంది అన్నారు గత ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం ఆగస్టు 15 కూడా ఘనంగా నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల అధ్యక్షులు పబ్బు సైదులు , పట్టణ ప్రధాన కార్యదర్శి జల్దా భాస్కర్, నేరేడు గుమ్ము ప్రధాన కార్యదర్శి నాగిళ్ల ఆంజనేయులు, దళిత మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర బిక్షపతి, చిత్రాల నాగేంద్ర, దర్శనం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలి

పెబ్బేరు ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి

**అక్షరవిజేత,పెబ్బేరు:** పెబ్బేరు మండల మరియు మునిసిపాలిటీ పరిధిలోని వాహన దారులకు ట్రాఫిక్,మోటారు వాహన చట్టాల ప్రకారం నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి శనివారం ఒక ప్రకటనను విడుదల చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంత కాలంగా పోలీసు వారు వాహన చట్టాలపై పాఠశాలల్లో,కొన్ని చౌరస్తాలో అవగాహన సదస్సులు నిర్వహించినప్పటికి ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం,ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగడం,మైనర్లకు



వాహనాలను ఇవ్వడం, వాహన పరిమితిని మించి ఎక్కడం,అతివేగంగా అజాగ్రత్తగా వాహనము నడపడం,రోడ్లపైనే ఎక్కడ పడితే అక్కడ వాహనాలను నిలిపి సామాన్య ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులకు గురి చేయటం లాంటివి చేస్తున్నారు.కనీస అవగాహన లేకుండా వాహనాలను నడిపి రొడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు.ఇకపై ఇలాంటి నేరాలు ఎవరు చేసినా అటువంటి వారు చట్టాన్ని అతిక్రమించినట్లుగా భావించి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నెంబర్ ప్లేట్ లేని బండ్లను సీజ్ చేయడం జరుగుతదని,కావున చట్టాలను గౌరవించి అందరూ చట్టం పరిధిలో గౌరవంగా జీవించాలని కోరారు.

అక్షర విజేత

# విద్యార్థుల చదువుతోపాటు ఆరోగ్యం పైన దృష్టి సారించాలి

**రాష్ట్ర మైనారిటీ గురుకులాల కార్యదర్శి ఆయేషా మస్రత్ ఖానం**

**అక్షర విజత, జైనూర్:** విద్యార్థుల చదువుతోపాటు ఆరోగ్యం పైన ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర మైనారిటీ గురుకులాల కార్యదర్శి ఆయేషా మసరత్ ఖానం అన్నారు. శనివారం ఆసిఫాబాద్ జిల్లా జైనురు మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభమైన మైనారిటీ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పాఠశాలకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. పాఠశాలలో కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులతో అందిస్తున్న భోజనం యొక్క మెనూ అమలు తీరు పై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించడానికి మైనారిటీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తుందని ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా వ్యవహరిస్తూ విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా విద్యార్థుల ఆరోగ్యం పైన ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జైనూర్ గురుకుల పాఠశాల తో పాటు ఆసిఫాబాద్, కాగజ్ నగర్ లో ఉన్న గురుకులాలను పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంలో పలువురు స్థానికలు ఉట్నూరులో గల బాలుర మైనారిటీ గురుకుల



పాఠశాలలో ప్రవేశాల విషయంలో అకారణంగా సతాయిస్తున్నారని, దీంతో విద్యార్థులు ప్రవేశాలు పొందక డ్రాప్ అవుట్ అయ్యే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర కురుకులాల కార్యదర్శి ఆయేషా మశ్రత్ ఖానమ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే స్పందించి విద్యార్థుల ప్రవేశాల విషయంలో ఇబ్బందులు కలగకుండా చూడేలా చర్యలు తీసుకోవాలని ఆర్ ఎల్ సి పుష్పాలత ను ఆదేశించారు. ఈ సందర్భంలో పాఠశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వరి, మండల కో ఆప్షన్ సభ్యుడు ఫిరోజ్ ఖాన్, సన్ రైజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ జమిల్, మానవ హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి సయ్యద్ ఖయ్యాం, అఘానికులు శ్రీకాంత్, తౌఫీక్, పాఠశాల సిబ్బంది తదితరులున్నారు.

# దిగ్గజ కంపెనీలతో భారీ పెట్టుబడుల ఒప్పందాలు

**మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

**అక్షర విజేత,మానకొండూరు:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పెట్టుబడులే లక్ష్యంగా జరుపుతున్న అమెరికా పర్యటనలో దిగ్గజ కంపెనీలతో భారీ పెట్టుబడులతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు అదికారులతో ముఖ్యమంత్రి కొనసాగుతున్న అమెరికా పర్యటనలో ఇప్పటికే కాగ్నిజెంట్, అర్సీసియం, స్వచ్ఛ్ బయో, ట్రైజిన్ టెక్నాలజీస్, హెచ్ సీఐ హెల్త్ కేర్, కార్నింగ్, వరల్డ్ బ్యాంక్, వివింట్ ఫార్మా, ఆమ్ జెన్, చార్లెస్ స్క్వాబ్ వంటి దిగ్గజ కంపెనీలు తెలంగాణాలో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నాయని ఆయన వివరించారు. కాగా మరికొన్ని కంపెనీలు ఒప్పందాలు కుదుర్చుకునేందుకు ముందుకు వస్తున్నాయని ఆయన తెలిపారు. కొంతమంది పారిశ్రామికవేత్తల సహకారంతో వాల్ష్, ఫణి కర్రా అనే పెట్టుబడిదారులు వాల్ష్ కర్రా హోల్డింగ్స్ పేరిట నెలకొల్పిన కంపెనీ అమెరికా, సింగపూర్ కేంద్రాలుగా పని చేస్తోందని, ఈ కంపెనీదారులు తెలంగాణలో 100 మిలియన్ల పెట్టుబడి పెట్టేందుకు ఈ మేరకు ఒప్పందం కుదుర్చుకున్నదని ఆయన తెలిపారు. వచ్చే ఐదేళ్ల లో తెలంగాణలో స్టార్టప్ల నెలకొల్పాలని, అందులో భాగంగానే హైదరాబాద్ లో నెలకొల్పే వీ హబ్ లో 5 మిలియన్ల పెట్టుపడి పెట్టాలని సదరు కంపెనీ నిర్ణయించుకున్నట్లు ఆయన వివరించారు. రాబోయే శతాబ్దానికి సుస్థిరతమైన ఆర్థిక వ్యవస్థను రూపొందించేందుకు అవసరమైన పెట్టుబడి అవకాశాలను వృద్ధి చేయాలన్న ఈ కంపెనీ సంకల్పం చాలా గొప్పదని ఆయన పేర్కొన్నారు.

అలాగే ప్రపంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జొయిటిస్ కంపెనీ హైదరాబాద్లో తమ కెపాబులిటీ సెంటర్ ను



విస్తరించేందుకు ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి బృందంతో సదరు కంపెనీ ప్రతినిధులు చర్చలు జరిపిన ఈ మేరకు పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారని ఆయన తెలిపారు. ఈ సెప్టెంబర్ నుంచి హైదరాబాద్ లో సంస్థ కార్యకలాపాలు ప్రారంభించనున్నదని, ఈ సంస్థ స్థాపనతో వందలాది మంది తెలంగాణ యువతీ యువకులకు ఉద్యోగాలు లభిస్తాయని ఆయన తెలిపారు. ఈ కంపెనీ దాదాపు 70 సంవత్సరాలుగా జంతువుల అనారోగ్యం, రోగ నిర్ధారణ, నివారణ, చికిత్సలకు సంబంధిత అంశాలపై పని చేస్తోందని, ఔషధాలతో పాటు వ్యాక్సిన్లు, రోగ నిర్ధారణలో కొత్త సాంకేతికత, ఆవిష్కరణలపై దాదాపు వంద దేశాలకు సేవలు అందిస్తోందని డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు. తెలంగాణలో కొత్త ఆవిష్కరణలకు, వ్యాపార వృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని, హైదరాబాద్ ను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ హబ్ గా తీర్చిదిద్దాలనే రేవంత్ రెడ్డి ఆలోచనలకు ఈ పెట్టుబడులు దోహదపడుతాయన్నారు.

**బీఆర్ఎస్ నేతల విమర్శలు అర్థరహితం**

సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనపై బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలు అర్థరహితమని డాక్టర్ కవ్వంపల్లి తీవ్రంగా ఖండించారు. ఓడిపోయిన నైరాశ్యం, ఓర్వలేనితనంతోనే సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు.

# బీసీల రిజర్వేషన్ ప్రక్రియను అడ్డుకుంది అగ్రకులాల వాళ్లే.

**ఇప్పటికైనా బీసీలందరూ మేల్కొవాలి.**

**బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ సాగర్ పిలుపు.**

**ఘనంగా పి.శివశంకర్ జయంతి వేడుకలు.**

**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** బీసీలకు రిజర్వేషన్లు అందించడంలో ఆయన చేసిన కృషి అమోఘమని,నేడు అనుభవిస్తున్న ఫలాలు అందించిన గొప్ప మహనీయుడు పి .శివ శంకర్ అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ సాగర్ అన్నారు.బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో పి. శివశంకర్ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు.ఈ జయంతి వేడుకలలో జిల్లాలోని కుల సంఘ ప్రతినిధులతో కలిపి ఘనంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ,,, స్వాతంత్రం వచ్చి 20 సంవత్సరాలు తర్వాత కానీ రిజర్వేషన్ ఫలాలు అందకుండా నీలం సంజీవరెడ్డి లాంటి కరుడుగట్టిన రెడ్డి వర్గాలు అందరూ కలిసి బీసీల రిజర్వేషన్ ప్రక్రియను అందనీయకుండా కుట్రలు పన్నడం వల్ల ఎన్నో అవకాశాలు కోల్పోయి బీసీలు అధోగతి పాలయ్యారని గుర్తు చేశారు.ఇప్పుడున్న రేడ్లందరూ నీలం సంజీవరెడ్డి వారసులేనని,వారి పట్ల అప్రమత్తతగా ఉండి,ఇప్పటికైనా బీసీలందరూ మేల్కొని అధికారాన్ని



చేజేక్కించుకోవాలని సూచించారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ స్థానాలు తప్ప మిగతా అన్నింటిలో బీసీలు పోటీలో నిలబడి గెలిచినప్పుడే శివశంకర్ కి ఘనమైన నివాళి అర్పించిన వారమౌతామని బీసీ సమాజ్ భావిస్తుందని శ్రీనివాస్ సాగర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మహేందర్ జాంద్ర సంఘం,ప్రేమ్ సాగర్ సగర సంఘం,బుగ్గన్న కుమ్మరి సంఘం,సారంగి లక్ష్మీకాంత్ పద్మశాలి సంఘం,దుర్గేశ్ రజక సంఘం,గంజి ఆంజనేయులు-ముదిరాజ్ సంఘం అశన్న ముదిరాజ్ బీసీ జర్నలిస్టు సంఘం సీనియర్ న్యాయవాది మద్దూరి కృష్ణ,బీసీ సమాజ్ ఉద్యోగ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్,బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం,బీసీ సమాజ్ మహబూబ్ నగర్ జిల్లా కో కన్వీనర్ పి.కేశవులు,జాంద్ర సంఘం నాయకులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు...

# కరాటే పోటీల్లో పథకాలు సాధించిన విద్యార్థులు



**అక్షర విజేత మల్యాల కొండగట్టు** మల్యాల మండల ఎక్స్ రోడ్ వద్ద గల ఆల్ ఫోర్స్ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి కరాటే పోటీల్లో పథకాలు సాధించినందుకు క్రీడాకారులను ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అభినందించారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కరాటే అంతర్జాతీయ స్థాయి ఖ్యాతి పొందిన యుద్ధక్రీడ అని కరీంనగర్ జిల్లా కేంద్రంలో రాజశ్రీ కన్వెన్షన్లో నిర్వహించినటువంటి జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్షిప్ లో పాఠశాలకు చెందిన క్రీడాకారులు కె అశ్వథామ,జి శ్రీహర్ష,కె చరిత్ కరాటేలోని కుమితే ( ఫైట్ ) విభాగంలో బంగారు పథకాలు కైవసం చేసుకున్నారని జి అఖిల్,ప్రహలాదిక్య రజత పథకాల్ని,రీషిత్ కాంస్య పథకాన్ని గెల్చుకోవడం చాలా హర్షించదగ్గ విషయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఆర్ట్ పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**అక్షర విజేత మహేశ్వరం** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం, చిన్నతుప్రా గ్రామంలో ఆర్ట్ ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరా టీవీన్ని తెలంగాణ పట్టణ ఆర్థిక మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ మరియు జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ రెడ్డి , మాజీ జిల్లా ఛైర్పర్సన్ తీగల అనిత రెడ్డి తో కలసి ప్రారంభించారు. చల్లా నరసింహ రెడ్డి,మాట్లాడుతూ..వానాకాలం సీజన్ లో అంటువ్యాధులు ప్రబలకుండా ఉండాలనే మంచి ఉద్దేశంతో గ్రామ యువకులు, ఆర్ట్ ఫౌండేషన్ వారి సహకారంతో ముందుకు వచ్చి ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమని, ఈ అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య శ్రీ పథకాన్ని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచి ప్రజా ప్రభుత్వంగా ముందుకు నడుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాదయ్య, రాజు, రాఘవేందర్, ఆర్ట్ ఫౌడేషన్ డాక్టర్స్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై ప్రమాదక గుంత పూడ్చివేత

**అక్షర విజేత మల్యాల కొండగట్టు** మల్యాల మండలం జగిత్యాల కరీంనగర్ ప్రధాన రహదారి నూకపల్లి బ్రిడ్జి దగ్గర ప్రమాదకరంగా ఉన్న గుంతను శనివారం నూకపెల్లి గ్రామ యువకులు గుంత పూడ్చారు యువకులను ఎస్సై నరేష్ అభినందించారు.



## తపాస్ పల్లిలో విద్యుత్ ట్రన్సపర్మర్ తగిలి పాడి గేదే మృతి

**అక్షర విజేత, కొముురవెల్లి:** పుట్ట రమేష్ తండ్రి యాదయ్య గారి తపాస్ పల్లి గ్రామం పాడి గేదా విద్యుత్ ట్రన్సపర్మర్ తగిలి చనిపోవడం జరిగింది. మా బావి దగ్గర



గురువ్వాన్నపేట నుండి తపాస్ పల్లి కరెంట్ పిడర్ కి వచ్చే దానికి అనుకొని పాడి గేదె 50 వేయుల రూపాయల పాడి గేదె మరణించడం జరిగింది. ప్రభుత్వం తరుపున ఆర్థిక సాయం చెప్పించగల్లారు.

## రైతు రుణమాఫీ పై ఎమ్మెల్సీకి , ఎమ్మెల్యేకు వినతి పత్రం



**అక్షర విజేత గద్వాల్ టౌన్** వినతి పత్రం అందించిన రైతులు జోగులాంబ గద్వాల జిల్లా,మానవపాడు మండలంలోని కొరివిపాడు,మెన్నిపాడు, బొంకూర్,మానవపాడు మరియు ఇదే మండలంలోని వివిధ గ్రామాల్లోని రైతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,కర్నూలు జిల్లా లో గల ఐ.సి.ఐ.సి. బ్యాంకు పంచలింగాల శాఖ,యాక్సిస్ బ్యాంక్,హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు నందు రైతులు వ్యవసాయ ఋణాలు తీసుకోవడం జరిగినది.మాకు భూమి నివాసం,రేషన్ కార్డు,ఆధార్ కార్డు అన్నియూ గ్రామంలో ఉన్నాయి. గత ప్రభుత్వం నందు ఈ బ్యాంకు నందు ఉన్న వ్యవసాయ ఋణాలు మాఫీ చేయడం జరిగినది.మా పై దయ ఉంచి ఈ ప్రభుత్వం యందు ఋణాలు మాఫీ చేయాలని కోరారు, దీనికి ఎమ్మెల్సీ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## బాధిత కుటుంబానికి లయన్స్ క్లబ్ సహాయం

అక్షర విజేత, కొముురవెల్లి: చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన కనకరాజు క్యాన్సర్ తో మృతి చెందగా ఆ కుటుంభ సభ్యులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్" దీపాంజలి మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వారికి ఎంతో కొంత సహాయాన్ని అందించడంలో లయన్స్ ముందుంటారని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలనుండి క్లబ్ ఎంతో మందికి చేయూత నిచ్చిందని సూచించారు. సహాయం ఇచ్చిన వారిలో లయన్స్ తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.




## నారదగడ్డ మఠం ఆస్తుల నిర్వహణపై

# ప్రజల అభిప్రాయ సేకరణ...

- హై కోర్ట్ ఆదేశాల మేరకు కదిలిన యంత్రాంగం...
- భక్తుల అభిప్రాయాలను సేకరించిన రాయచూరు జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ మరియు జిల్లా అధికారులు ...
- ఉరవకొండ చెన్న బసవేశ్వర స్వామిని పిఠాధిపతిగా ఉండాలని కోరిన భక్తులు...
- పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలిపిన భక్తులు...

**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో:**ధరూర్ మండలంలోని నెట్టెంపాడు గ్రామ సమీపంలో కృష్ణానది మధ్యలో ఉన్న శ్రీ నారదగడ్డ చెన్న బసవేశ్వర స్వామి దేవస్థానానికి పూర్వకాలం నుంచి ఆస్తుల వివాదం నెలకొంది. గత 18 సంవత్సరాల క్రితం కర్ణాటక రాష్ట్రం సిర్వూర్ తాలూకా కొటేకల్ మఠం దేవస్థానానికి సంబంధించిన శివకుమార్ అనే స్వామి నారదగడ్డ చెన్న బసవేశ్వర మఠం దేవస్థానానికి నేనే పీఠాధిపతినని ఆ దేవస్థానకు సంబంధించిన ఆస్తులన్నీ కూడా , నాకే చెందుతాయని హైకోర్టులో రిట్ పిటిషన్ నెం. 202656/2014 కేసుకు సంబంధించి కలబురిగి హైకోర్టులో పిటిషన్ వేశారు. అట్టి కేసుకు సంబంధించి హైకోర్టు రాయచూర్ జిల్లా కలెక్టర్ మరియు తహసిల్దార్ కు ఆదేశాలు జారీ చేయగా కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా కలెక్టర్ నితీష్, అడిషనల్ కలెక్టర్ మహబూబ్ బీ తహసీల్దార్ సురేష్ వర్మ మరియు సంబంధిత అధికారులు సూక్షేత్ర శ్రీ నారదగడ్డ చెన్నబసవేశ్వర స్వామి దేవస్థానానికి చేరుకొని ఆస్తుల నిర్వహణపై విచారణ చేపట్టి భక్తుల అభిప్రాయాలను సేకరించారు.

ఇందుకు సంబంధించి భక్తులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ




కర్ణాటక రాష్ట్రం సిర్వూర్ తాలూకా కొట్టేకల్ శివకుమార్ స్వామి వేసిన పిటీషన్ మేము వ్యతిరేకిస్తున్నామని రాయచూరు జిల్లా కలెక్టర్ మరియు సంబందిత అధికారులకు భక్తులు తమ అభిప్రాయాలను తెలిపారు. దీనికి సంబంధించి అనంతపురం జిల్లా ఉరవకొండ చెన్న బసవేశ్వర స్వామినె నారదగడ్డ చెన్న బసవేశ్వర దేవస్థానానికి పీఠాధిపతిగా ఉండాలని వారిని భక్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా రాయచూర్ జిల్లా కలెక్టర్ నితీష్ మాట్లాడుతూ....భక్తుల అభిప్రాయాలను విన్న తర్వాత ఈనెల 8వ తేదీన హైకోర్టులో జరిగే వాదోపవాదనలు సూక్షేత్ర నారదగడ్డ చెన్న బసవేశ్వర స్వామి మఠం పిటిషన్ కు సంబంధించి ఆస్తుల నిర్వహణపై భక్తుల అభిప్రాయాలను తప్పకుండా హైకోర్టుకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మరియు కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించి అయా గ్రామాల ,బూడిదపాడు,నెట్టెంపాడు,నాగర్ దొడ్డీ,ధ్యాగదొడ్డీ,ఉప్పేరు, గార్లపాడు,చింతరేవుల,పెద్దకురం,అనుగొండ,ముస్లాయిపల్లి,సర్జాపు రం,యాపలదిన్నె,గాజు లపాడు తదితర గ్రమాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు కార్యక్రమం నిర్వహించిన పోలీసు కళాబృందం

**అక్షర విజేత, కొముురవెల్లి:** పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు అనే కార్యక్రమం శుక్రవారం రాత్రి కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెచరేణి గ్రామంలో నిర్వహించడం జరిగింది. చేర్యాల సిఐ ఎల్ శ్రీను, ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, పిల్లలు ఎక్కడికి వెళుతున్నారు, ఏం చేస్తున్నారు, ఎవరెవరితో తిరుగుతున్నారు, వారి ప్రవర్తనలో ఏమైనా మార్పులు ఉన్నాయా, ఇంటికి ఏమైనా ఆన్లైన్ ద్వారా పార్సల్స్ వస్తున్నాయా ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు, పిల్లల ప్రవర్తనలో ఏవైనా మార్పులు ఉంటే ఎలాంటి అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని తెలిపారు యువతి యువకులను గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అట్టి వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులమని రుణమాఫీ వస్తుందని కరెంట్ బిల్లు కట్టాలని, కేవైసీ అప్డేట్ చేయాలని, విదేశాలలో మీ పిల్లలు ఉంటే వారి పేరు చెప్పి అక్కడ నేరం చేశారని చెప్పి మోసం కాల్ చేస్తారు జాగ్రత్త మీకు తెలియని లింకులు పంపిస్తే ఓపెన్ చేయవద్దు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు



ఎక్కువగా జరుగుతున్నాయి ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.పోలీస్ కళా బృందం 'కనువిప్పు' అనే కార్యక్రమం ద్వారా మూఢనమ్మకాల పై మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలు, కుటుంబ కలహాలు గురించి, పేకాట ఆడుట వలన కుటుంబలో జరుగుతున్న పరిణామాలను, వరకట్నం వలన జరుగుతున్న సంఘటనలు గురించి, ఈమధ్య జరుగుతున్న ఆత్మహత్యలు గురించి, వృద్ధులైన తల్లిదండ్రులను మంచి చూసుకోవాలి, డ్రైవింగ్ లైసెన్స్, షీ టీమ్స్ జరుగుతున్న సైబర్ నేరాల గురించి పాటల ద్వారా, సిడిల ద్వారా కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారధి బృందం సభ్యులు శ్యాంసుందర్, కనకయ్య, హరిప్రసాద్, బిక్షపతి పాటల రూపంలో నాటకం రూపంలో ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు కొమురవెల్లి ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీలు భవిష్యత్తులో సమాజ సేవ చేసే స్థాయికి ఎదగాలి

### నూతన ఎస్సై కి సత్కారం చేసిన పద్మశాలి సంఘం నేతలు

**అక్షరవిజేత,చిల్పూర్ :**పద్మశాలీలు భవిష్యత్తులో సమాజ సేవ చేసే స్థాయికి ఎదిగి సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందాలని పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి నేత.. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ జాతీయ ఐక్యవేదిక ఇన్చార్జి గజ్జల దామోదర్ నేత పిలుపునిచ్చారు శనివారం చిల్పూర్ మండలం లోని పోలీస్ స్టేషన్లో నూతనంగా సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన నవీన్ కుమార్ ను పద్మశాలి సంఘం నేతలు శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో




సమాజానికి సేవ చేసే స్థాయికి ఎదిగి పద్మశాలి సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ పద్మశాలి ఆర్థికంగా రాజకీయ రాజకీయంగా ఎదగాలని వారు కోరారు పద్మశాలి సామాజిక వర్గంలో పుట్టి కష్టపడి ఉన్నత చదువు చదివి సబ్ ఇన్స్పెక్టర్గా ఎదిగిన నవీన్ కుమార్ ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో చిల్పూర్ మండల జాతీయ ఐక్యవేదిక అధ్యక్షులు బండ రాజ్ కుమార్ నేత.. తుడి శ్రీధర్ నేత... యువత నియోజకవర్గ ఇన్చార్జి పేరాల నాగభూషణం నేత తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ఆదివాసి దినోత్సవము నాడు కలెక్టర్ ఆత్మీయ పిలుపు

## మీ అభివృద్ధే నా ధ్యేయం -ఎమ్మెల్యే



**అక్షరవిజేత,బుట్టాయిగూడెం :**బుట్టాయిగూడెం మండలం కేఆర్ పురం లోని ఐటీడీఏ వద్దగల పెరేడ్ గ్రౌండ్లో ప్రపంచ ఆదివాసి దినోత్సవము అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమమునకు అతిథిగా విచ్చేసినటువంటి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుని సాంప్రదాయ గిరిజన నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. వేదిక వద్ద ఏర్పాటుచేసిన గిరిజన ఉత్పత్తులను, రక్తదాన శిబిరాలను, మెడికల్ క్యాంపులను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఐటిడీఏను కని విని ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తానని , నెలలో ఒక్క రోజైనా ఎక్కడకు వచ్చి ప్రజా సమస్యలకు పరిష్కారం చూపుతానని, పోడు భూములకు పట్టాలు ఇప్పిస్తానని అన్నారు. పోలవరం ప్రాజెక్టు వలన నష్టపోయిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చే బాధ్యత తీసుకుంటానని, 100 కోట్లతో రోడ్లను అభివృద్ధి చేస్తానని, అలా చేయకపోతే నా పేరు బాలరాజే కాదని అన్నారు. మలేరియా ఆఫీసును ఐటిడిఏ వద్ద ఉండేలా కృషి చేస్తానని అన్నారు. కుక్కునూరు -వేలేరుపాడు ప్రజల దుస్థితి చూసి తనకు నిద్రపట్టేది కాదని అన్నారు. మీ అభివృద్ధి తన ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ వెట్రి సెల్వి గారు మాట్లాడుతూ సాయ్ మందిరే (బాగున్నారా) అని గిరిజన భాషలో పలకరించారు. మా వద్దకు ఎవరు రావద్దని మేమే మీ వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకుంటామని, గిరిజన సమస్యలపై ప్రత్యేకంగా ఒక ఫోన్ నెంబర్ కేటాయిస్తానని అన్నారు. చదువు ఒక్కటే బడుగు బలహీన వర్గాల వారిని ఉన్నత స్థితికి చేరుస్తుందని తాను కూడా ఒక సామాన్య కుటుంబం నుంచే వచ్చానని గుర్తు చేసుకున్నారు. గిరిజన సాంస్కృతిక రేల పాటనందు పాల్గొని అందరినీ ఉత్సాహపరిచారు.

కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం అంటే ప్రకృతి అందాలకు నిలయాలని, తన మొదటి పోస్టింగ్ ఏజెన్సీ ప్రాంతంలోనే వచ్చిందని, చిన్న పని చేసిన చాలా సంతోషిస్తారని, ఎన్నో రేట్లు ప్రేమను మనకు పంచుతారని అన్నారు. పిల్లలు బాగా చదువుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన గోపాలపురం ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ ఆటపాట చూస్తుంటే చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తొస్తున్నాయని, చట్టాల పట్ల సంస్కృతి సాంప్రదాయాల పట్ల కొత్తగా వచ్చిన మాలాంటి ఎమ్మెల్యేలకు అవగాహన ఉండాలి అని, మీరు పీల్చే గాలి స్వచ్ఛం, నీరు స్వచ్ఛం, ఆహారం స్వచ్ఛం అందువల్లనే మీ మనసు కూడా స్వచ్ఛమని అన్నారు. మీరు చేసే ప్రతి పోరాటంలోనూ అండగా ఉంటానని మొదటి అడుగుతానే వేస్తానని అన్నారు. సర్పంచ్ ఉయ్యికే బుజ్జి మాట్లాడుతూ పంచాయతీలలో నిధులు లేక డ్రైనేజీలు,రోడ్లు బాగు చేయలేకపోయామని నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న బొరగం శ్రీనివాస్ (పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్) మాట్లాడుతూ జీవో నెంబర్ 3 స్వర్గీయ నందమూరి తారక రామారావు బిక్ష అని ఇది అందరికీ సంజీవనిలా పనిచేస్తుందని, గిరిజన ప్రాంతాలలో గిరిజనులే ఉద్యోగం చెయ్యాలని, విద్య , వైద్యం అందరికీ అందుబాటులో ఉంచడానికి సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. ఏపీ టి డబ్ల్యు టి యు రాష్ట్ర కార్యదర్శి మొడియం గంగరాజు మాట్లాడుతూ మన గిరిజనుల దుస్తులు, ఆహారపు అలవాట్లు ఇతరులతో పోలిస్తే భిన్నంగా ఉంటాయని అన్నారు. ఐటీడీఏ పరిధిలో జీవో నెంబర్ 3 ప్రకారం 100 శాతం ఉద్యోగాలు భర్తీ చేయాలని అన్నారు.

ఏ డి ఎఫ్ ఓ కొవ్వాసు శ్రీనివాస్ మాట్లాడుతూ అందరికీ చట్టాలపై అవగాహన ఉండాలని, ఎల్ టి ఆర్ చట్టంలో సెక్షన్ 3 ప్రకారం గిరిజనుల నుంచి గిరిజనులు భూ బదలాయింపు చేసుకోవచ్చు గాని ఇతరులు అనర్హులని తెలియజేశారు. ఇటీవల అకారణంగా సస్పెండ్ అయిన నలుగురు ఉపాధ్యాయుల సస్పెండ్ పిరియడ్ ను డ్యూటీ పీరియడ్ గా చేయాలని ఎమ్మెల్యేని కోరారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు కాకి మధు మాట్లాడుతూ ఉన్న అన్ని విభాగాల ఉద్యోగులకు క్వార్టర్స్ నిర్మించాలని ఐటీడీఏ పిఒకి విజ్ఞప్తి చేశారు. ఆదివాసి ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా చైర్మన్ మొడియం శ్రీనివాస్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చెయ్యకపోతే రాజ్యాంగం చిత్తుకాగితంతో సమానం అని, పేదల కోసం పనిచేసిన అధికారులను దేవుళ్ళతో సమానంగా చూస్తామన్నారు.

డిసిసిబి మాజీ డైరెక్టర్ కరాటం రాంబాబు మాట్లాడుతూ గిరిజన ప్రాంత అభివృద్ధి కోసం పోగొండ రిజర్వాయర్ నిర్మించామని, వ్యవసాయ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని అన్నారు. గిరిజన ఉద్యోగులు ఇతర ప్రాంతాలలో ఉండడం కాదు గిరిజన ప్రాంతాలలో ఉండి అభివృద్ధి చేయాలని,2025 వ సంవత్సరంలో జరిగే ఆదివాసి దినోత్సవమునకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని తీసుకు వస్తానని అన్నారు. ఏటిఏ జిల్లా అధ్యక్షులు సోదెం రాజు మాట్లాడుతూ గత 5 సంవత్సరాలు పాలకులు ఐటిడిఏ ను నిర్వీర్యం చేశారని, మాకు ఉన్న వనరులను ఆర్థిక వనరులుగా మార్చాలని, గిరిజనుల సర్పంచులు, ఎంపీటీసీలు మరియు జడ్పిటిసిలు మొదలగువారు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులను పరామర్శించిన కాంగ్రెస్ శ్రేణులు

## అధైర్యపడవద్దని,అండగా ఉంటామని హామీ

## స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

**అక్షర విజేత,పెబ్బేరు:**పెబ్బేరు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,రామాపురం గ్రామానికి చెందిన బోయ రవి లు అనారోగ్య కారణంగా చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ జిల్లెల ఆడిత్య రెడ్డి వారి నివాసానికి వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది. వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని అధైర్య పడాల్సిన అవసరం లేదని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,రాంపురం సహదేవుడు,జనుంపల్లి మహేశ్వర్ రెడ్డి,తోమలపల్లి కృపాకర్ రెడ్డి,బున్యదిపురం నరేందర్,రాంపురం ఈశ్వర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దివాకర్ యాదవ్, సోషల్ మీడియా ఇంచార్జ్ పాతపల్లి చంద్రశేఖర్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు రోహిత్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు పి.అనిల్,నరేష్,పురుషోత్తం,సురేష్ నాయుడు రాంపూర్ వైస్ ప్రెసిడెంట్ ,తాజా మాజీ సర్పంచ్ ఆశన్న,రంజిత్, సత్యనారాయణ రాజ్ నాయక్, కృష్ణయ్య,గట్టన్న, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ ఫైలేరియా మరియు నూలు పురుగుల నిర్మూలన కార్యక్రమంలో పాల్గొన్న పృథ్వీరాజ్

**అక్షర విజేత పటాన్చెరువు**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు జిహెచ్ఎంసి పరిధిలోని జాతీయ ఆరోగ్య సంస్థ మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ ఫైలేరియా మరియు నూలి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పటాన్చెరు పట్టణంలోని జిహెచ్ఎంసి కార్యాలయం నందు పలువురికి ఫైలేరియా మాత్రలు వేయడం జరిగింది. కార్యక్రమానికి అతిథిగా హాజరై ఆశా వర్కర్ల అంకిత భావంతో పనిచేస్తున్నారని అభినందిస్తూ, ప్రతి ఒక్కరూ వారి ఇంటి పరిసరాలలో నీటి తడిని ఉంచకుండా దోమల నిర్మూలనకు తగిన ప్రాధాన్యం అందించాలని రోగాల బారిన పడకుండా తమకు తాము స్వీయ నియంత్రణ పాటించాలని పృధ్వీరాజ్ గారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో హుస్సేన్ గారు, ఆశా వర్కర్లు, ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు, సభ్యులు ప్రణీత్ చారి, ఇబ్రాయిల్, వినయ్ గౌడ్, ప్రణయ్, ఖాజా, ఆమెర్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మాయిలను ర్యాగింగ్ చేయొద్దు ఎస్సై నందికర్



**అక్షర విజేత వీపనగండ్ల:**వీపనగండ్ల మండల కేంద్రంలో శనివారం నాడు స్థానిక ఎస్సై నందికర్ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టూడెంట్లు సీనియర్ల అంటూ అమ్మాయిలను ర్యాగింగ్ చేయొద్దని ఎస్ఐ అబ్బాయిలకు హెచ్చరిస్తున్నారు. అమ్మాయిలపై రాగింగ్ చేయడం నేరమని ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు తెలియపరుస్తున్నారు. సీనియర్స్,జూనియర్స్ అనే తేడా లేకుండా కలిసి విద్యాభ్యసించాలన్నారు. విద్యార్థులు ర్యాగింగ్ కేసులు అయితే భవిష్యత్తు కోల్పోతారు. ఎవరైనా అబ్బాయిలు అమ్మాయిలపై ర్యాగింగ్ కు పాల్పడితే దయల్ 100 కు ఫోన్ తెలియజేసి సహాయం పొందవచ్చునన్నారు. షీ టీం బృందాలు పాఠశాల కళాశాలలో పాటు మహిళా సమైఖ్య గ్రూపులతో అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. మహిళలకు ఎలాంటి ఆపద సమయంలో 100 నెంబర్ కు ఫోన్ చేయగలరని ఎస్సై నందికర్ తెలిపారు.

# డీఎంఓ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు.



**అక్షర విజేత కోటనందూరు.**కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం లో జ్వరాలు ఎక్కువగా వస్తుండగా వైద్యశాఖ అప్రమత్తమైంది. ఇటీవల కాకరాపల్లి గ్రామం లో డెంగ్యూ కేసు నమోదు కావడంతో వైద్య సిబ్బంది అప్రమత్తమై అక్కడ కావలసిన చర్యలు తీసుకున్నారు. జగన్నాధపురం లో కూడా జ్వరాలు ఎక్కువగా ఉండడంతో కాకరాపల్లి జగన్నాధపురం గ్రామాల్లో ఈరోజు జిల్లా మలేరియా అధికారి భాస్కర రావు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. సుమారు 100 మంది వరకు వచ్చి చూపించుకున్నారని 15 మందికి రక్త పరీక్షలు చేయగా నెగిటివ్ రిపోర్ట్ వచ్చిందని కోటనందూరు పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ యామిని కావ్య తెలియజేశారు. ఇప్పటికే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించి అవసరమైన వారికి రక్త పరీక్షలు కూడా చేస్తున్నారు. ఆసుపత్రి సిబ్బంది పనితీరుకు ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మెడికల్ క్యాంపులో వైద్యాధికారి డాక్టర్ యామిని కావ్య, హెల్త్ సూపర్వైజర్ విజయకుమార్, హెల్త్ విజిటర్ మేరీ, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రొయ్యల వాహనం బోల్తా ఎగబడ్డ స్థానికులు

**అక్షరవిజేత కోదాడ**కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో గల చెరువు వద్ద జాతీయ రహదారిపై విజయవాడ నుండి హైదరాబాద్ రొయ్యల లోడుతో వెళ తున్న బొలెరో వాహనం బోల్తా పడటంతో రహదారిపై కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కాగా ఈ ప్రమాదంలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. రొయ్యల వాహనం బోల్తా పడినట్టు స్థానికులకు తెలియడంతో పెద్ద ఎత్తున వాహనం వద్దకు చేరుకొని రొయ్యలను ట్రైలలో ఎత్తుకొని వెళ్లారు. హైవే పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను పునరుద్ధరించారు